


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక : 266 | కర్నూలు | బుధవారం 29- 10 - 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## రాజ్యాంగ విరుద్ధమైనా.. 'మళ్లీ నేనే!'



'మూడోసారి పోటీ చేయడం నాకు ఇష్టమే. నా వద్ద అత్యుత్తమ నెంబర్లు ఉన్నాయి"

"ఇంకా ఆ విషయంపై నిజంగా ఆలోచించలేదు"


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్(79) తన మనసులోని మాట బయటపెట్టారా?. ముచ్చటగా మూడోసారి అధ్యక్ష పదవికి పోటీ పడాలనుకుంటున్నారా?. జపాన్ పర్యటనకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యల ఆంతర్యం అదేనంటూ చర్చ నడుస్తోంది ఇప్పుడు. మిగతా 2లో

## ప్లుటోనియం ఒప్పందం రద్దు

2016 లో ఒబామా హయాంలోనే ఈ ఒప్పందం నిలిపివేసిన పుతిన్


తాజాగా ఈ ఒప్పందాన్ని శాశ్వతంగా రద్దు చేస్తూ సంతకం

ఉక్రెయిన్ తో యుద్ధం విషయంలో పుతిన్ పై ట్రంప్ ఆగ్రహం



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ గట్టి షాకిచ్చారు. ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ఆపేయాలన్న తన సూచనను పెడచెవిన పెట్టాడని పుతిన్ పై ట్రంప్ ఇప్పటికే ఆగ్రహంగా ఉన్నారు. ఈ క్రమంలోనే అమెరికాతో గతంలో రష్యా కుదుర్చుకున్న ప్లుటోనియం మిగతా 2లో

## 'కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది'




- కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఆరేశ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు.
- రాష్ట్రంలో విచ్చలవిడిగా దొరుకుతున్న మద్యంతో నేరాలు పెరుతున్నాయని అన్నారు.
- కర్నూలు బస్సు ప్రమాదం వెనుక కూడా మద్యమే కారణం. వైఎస్ జగన్ యాభై ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించారు.

కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఆరేశ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో విచ్చలవిడిగా మిగతా 2లో

## డిజిటల్ అరెస్ట్.. పౌరులపాలిట పెనుముప్పు



- వేగంగా అందుబాటులోకి వస్తున్న సాంకేతికత పోలీసింగ్ రూపురేఖల్నే మార్చివేస్తోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు
- ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్ నేరాలు పౌరులకు అత్యంత ప్రమాదకరమైనవిగా తయారయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా 2లో

## గత ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా
# జిల్లాల విభజన

**రాష్ట్రంలో ఐకానిక్ రైల్వే స్టేషన్లు**

**రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్‌గా మార్చడమే లక్ష్యం**

**హైస్పీడ్ రైల్వే కారిడార్లపై ప్రత్యేక దృష్టి**

**నూతన పోర్టులకు తప్పనిసరిగా రైల్వే కనెక్టివిటీ ఉండాలి**

**అమరావతి, గన్నవరంలో కొత్త రైల్వే కోచింగ్ టెర్మినళ్లకు ఆమోదం**

విజయవాడ, విశాఖ, తిరుపతిలను ఐకానిక్ స్టేషన్లుగా తీర్చిదిద్దాలని సూచన

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే కీలకమైన లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రైల్వే ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

కాకినాడ, విశాఖ పోర్టులతో పాటు రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న మూలపేట, రామాయపట్నం వంటి పోర్టులకు తప్పనిసరిగా రైల్వే అనుసంధానం కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఉత్పత్తుల రవాణాను సులభతరం చేసేందుకు, లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేసేందుకు రైలు రవాణా కారిడార్లే కీలకమని ఆయన స్పష్టం చేశారు.

సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఆయన కూలంకషంగా చర్చించారు.

రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్వే కారిడార్ల ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా చర్చించారు.

హైదరాబాద్-బెంగళూరు, అమరావతి మీదుగా హైదరాబాద్-చెన్నై మార్గాల్లో ఈ ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు.

రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి రైల్వే స్టేషన్లను 'ఐకానిక్ స్టేషన్లు'గా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నూతన రాజధాని అమరావతిలో నిర్మించే రైల్వే స్టేషన్‌ను కూడా వినూత్న డిజైన్‌తో నిర్మించాలన్నారు.



ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే కీలకమైన లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రైల్వే ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కాకినాడ, విశాఖ పోర్టులతో పాటు రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న మూలపేట, మిగతా 2లో

## రైతులు నష్టపోతే
# ఆదుకుంటాం

సాయంత్రం 5 తర్వాత అన్నీ క్లోజ్

మొంథా తుఫాను కారణంగా రైతులు నష్టపోతే వారిని ఆదుకుంటామని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, కింది స్థాయి సిబ్బందిని ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు.



మొంథా తుఫాను కారణంగా రైతులు నష్టపోతే వారిని ఆదుకుంటామని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, కింది స్థాయి సిబ్బందిని ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు.రాష్ట్రంలో మొంథా తుఫాను ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. అయితే రైతులెవరూ ఆందోళన చెందవద్దని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇంతకంటే పెద్ద ఉపద్రవాలను ముందస్తు ప్రణాళికతో మిగతా 2లో

## ఇది గత ఏడాదిన్నరగా
# సాగుతున్న వ్యవహారమే!

**సూటి ప్రశ్నలకు సమాధానాలు ఉండవా?**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ఒక స్పష్టమైన తేడా ఉంది.

చంద్రబాబు దాదాపు రోజు ఎక్కడో చోట ఉపన్యాసం ఇస్తుంటారు.



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మిగతా 2లో

## బ్రాండిక్స్ సంస్థను
# ఆదుకునే చర్యలు తీసుకుంటాం

**మొంథా తుఫానుపై ఎప్పటికప్పుడు సమీక్ష**

అవసరం అయితే ఆర్మీని దించుతాం..

మొంథా తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారమైన వర్షాలు కురుస్తున్నాయి.

ఇప్పటికే ప్రభుత్వం ఎప్పటికప్పుడు సహాయక చర్యలను చేపట్టింది.




## పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి



- 'మొంథా' తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
- పత్తి తేమ శాతం 20 వరకు ఉన్నప్పటికీ కొనుగోలు చేయాలని తాము కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్ కు విజ్ఞప్తి చేశామన్నారు.

'మొంథా' తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి మిగతా 2లో

## హరీశ్ రావు తండ్రి తన్నీరు
# సత్యనారాయణ కన్నుమూత

**కారును పోలిన గుర్తులు కాంగ్రెస్ వ్యూహమే: హరీశ్ రావు**

**హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం..**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ముఖ్య నేత హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ )కన్నుమూశారు.

బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ వేకువజామున కన్నుమూశారు. ఆయన మృతితో హరీశ్ రావు కుటుంబంలో, బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.

సత్యనారాయణ పార్థివదేహాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసమైన క్రిన్స్ విల్లాస్‌లో కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం ఉంచారు.

ఈ విషయం తెలియగానే పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఇతర రాజకీయ ప్రముఖులు ఆయన నివాసానికి చేరుకుని సత్యనారాయణ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్నారు.

బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ వేకువజామున కన్నుమూశారు. ఆయన మృతితో హరీశ్ రావు కుటుంబంలో, బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.



**మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి కేటీఆర్ , బీఆర్ఎస్ ముఖ్య నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. అయితే, హైదరాబాద్ కోకాపేట్‌లోని హరీశ్‌రావు స్వగృహం క్రిన్స్ విల్లాస్‌లో సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శనార్థం ఉంచారు.**

సత్యనారాయణ పార్థివదేహాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసమైన క్రిన్స్ విల్లాస్‌లో కుటుంబ సభ్యులు, మిగతా 2లో

## కవిత, రేవంత్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్లు




- రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారన్న అర్వింద్
- కవిత చేపట్టిన 'జనం బాట' యాత్ర తీహార్ జైలుకు వెళ్తుందని వ్యాఖ్య
- ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామాను ఆమోదించాలని డిమాండ్

ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో


శ్రీచక్ర
బుధవారం 29- 10 - 2025

## రాజ్యాంగ విరుద్ధమైనా.. 'మళ్లీ నేనే! '



వైట్‌హౌజ్ మాజీ వ్యూహకర్త స్టీవ్ బానన్ తాజాగా ట్రంప్ మూడో దఫా పోటీపై ఆసక్తికర వ్యాఖ్య చేశారు. జపాన్ పర్యటనకు బయల్దేరే ముందు విమానం వద్ద మీడియా ఆయన్ని ఆ వ్యాఖ్యలపై ప్రశ్నించింది. దానికి ట్రంప్ స్పందిస్తూ.. "మూడోసారి పోటీ చేయడం నాకు ఇష్టమే. నా వద్ద అత్యుత్తమ నెంబర్లు ఉన్నాయి" అంటూ బదులిచ్చారు. అయితే.. ఆ వెంటనే "ఇంకా ఆ విషయంపై నిజంగా ఆలోచించలేదు" అని అన్నారు. ట్రంప్ తన తరువాత రిపబ్లికన్ పార్టీని నడిపే నాయకులుగా విదేశాంగ మంత్రి మార్కో రుబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్లను ప్రస్తావించారు. మా వద్ద గొప్ప నాయకులు ఉన్నారు అంటూ రుబియో వైపు చూపిస్తూ.. 'వాళ్లలో ఒకరు ఇక్కడే ఉన్నారు' అని చమత్కరించారు. అలాగే.. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను ప్రశంసిస్తూ.. అవును, జేడీ అద్భుతంగా ఉన్నాడు. ఉపాధ్యక్షుడు గొప్పవాడు. వీళ్లిద్దరిని ఎదుర్కొనే వారు ఉండరేమో అని ట్రంప్ అన్నారు.అమెరికాకు అధ్యక్ష ఎన్నికలు 2028 సంవత్సరంలో జరగనున్నాయి. అమెరికా రాజ్యాంగం ప్రకారం.. ఒక వ్యక్తి అధ్యక్ష పదవికి రెండుసార్లు మాత్రమే ఎన్నిక కావచ్చు. మూడోసారి పోటీ చేయడం రాజ్యాంగ విరుద్ధం. అయితే స్టీవ్ బానన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ట్రంప్ 2028లో మూడోసారి అధ్యక్షుడిగా అవుతారు. దీనికి ఒక ప్రణాళిక ఉంది. కఠినమైన అడ్డంకే ఉన్నా.. దాన్ని అధిగమించే మార్గాలు ఉన్నాయి. 2016, 2024లో ట్రంప్ సాధించారు. వచ్చేసారి కూడా సాధించగలరు అని అన్నారు. గతంలో ఫ్రాక్లిన్ డి రూజ్‌వెల్ట్ అమెరికాకు నాలుగు పర్యాయాలు అధ్యక్షుడిగా పని చేశారు. అయితే.. 1951లో రాజ్యాంగానికి 22వ సవరణ ద్వారా రాటిఫై చేశారు.

## ప్లుటోనియం ఒప్పందం రద్దు



ఒప్పందాన్ని పుతిన్ రద్దు చేసుకున్నారు. దీనికి సంబంధించిన చట్టంపై తాజాగా పుతిన్ సంతకం చేశారు. ఈ పరిణామం మళ్లీ అణు ఉద్రిక్తతలకు దారితీస్తుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. 2000 సంవత్సరంలో అమెరికా, రష్యాల మధ్య ప్లుటోనియం నిర్వహణపై ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత 2010లో ఈ ఒప్పందాన్ని సవరించారు. దీని ప్రకారం.. రష్యా తమ వద్ద నిల్వ ఉన్న 34 మెట్రిక్ టన్నుల ప్లుటోనియంను అణ్వాయుధాల తయారీకి వాడకూడదు. ఈ నిల్వలను పౌర అణు విద్యుత్ తయారీ కోసం వినియోగించుకోవాలని ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరింది. దీంతో దాదాపు 17 వేల అణ్వాయుధాల తయారీని అడ్డుకున్నట్లు అప్పట్లో అమెరికా అధికారులు పేర్కొన్నారు. అయితే, ఒబామా హయాంలో 2016 సంవత్సరం అమెరికా, రష్యాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దీంతో ప్లుటోనియం ఒప్పందాన్ని పుతిన్ నిలిపివేశారు. తాజాగా ఈ అగ్రిమెంట్‌ను పూర్తిగా రద్దు చేసుకుంటూ చట్టంపై సంతకం చేశారు.

## 'కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది'

దొరుకుతున్న మద్యంతో నేరాలు పెరుతున్నాయని అన్నారు. కర్నూలు బస్సు ప్రమాదంపై ఆమె మీడియాతో మాట్లాడారు.కర్నూలు బస్సు ప్రమాదం వెనుక కూడా మద్యమే కారణం. వైఎస్ జగన్ యాభై ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించారు.కానీ చంద్రబాబు అలా కాదు యాభై ఇళ్లకు ఒక మద్యం బెల్టు షాపును పెట్టారు. ఎవరిది సంక్షేమ పాలనో, ఎవరిది సంక్షోభ పాలనలో జనానికి తెలిసిందిచంద్రబాబు పాలనలో పరిశ్రమలు వస్తాయనీ, ఉద్యోగాలు వస్తాయని భావించారు. తీరా చూస్తే మద్యం తయారీ పరిశ్రమలు వచ్చాయి. వైఎస్ జగన్ హయాంలో తెచ్చిన సంస్కరణలను క్లోజ్ చేసి, ఊరూరా మద్యం షాపులు పెట్టారు. ఏ ఊర్లోకి వెళ్లినా బెల్టుషాపుల్లో కల్తీ మద్యం విచ్చలవిడిగా దొరుకుతోంది.మద్యం దందా ఏపీలో వ్యవస్తీకృతం అయింది. నేరగాళ్లకు ప్రభుత్వమే మంచి అవకాశం కల్పిస్తోంది. కర్నూలు బస్సు దగ్ధం వెనుక విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం అమ్మకాలే కారణం. బస్సు ప్రమాదం వెనుక కారణాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. మద్యం వలనే ప్రమాదం జరిగిందన్నది వాస్తవం కాదా?. హైవే పక్కన మద్యం దుకాణాలు ఉన్న సంగతి తెలీదా?.లక్ష్మీపురంలోని మద్యం బెల్టు షాపు సీసీ పుటేజీని ఎందుకు బయట పెట్టటం లేదు?.ఆ ఊర్లో ఏకంగా మూడు బెల్టు షాపులు ఉన్నమాట వాస్తవం కాదా?.క్యూ ఆర్ కోడ్ ఉందని చెప్పిన ప్రభుత్వం బైకర్ కొనుగోలు చేసిన మద్యానికి స్కాన్ చేశారా?. ఏపీలో లక్షన్నర మద్యం బెల్టుషాపులు ఉన్నాయి.ఈ బస్సు ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.తప్పు చేసినా తప్పించుకోవటం చంద్రబాబుకు అలవాటే. రాష్ట్రంలో మహిళలు-చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలకు కూడా మద్యమే కారణం.చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఈ మద్యం విచ్చలవిడి తనంపై ఎందుకు మాట్లాడరు? ఆరోగ్యశ్రీ నిలిపివేత, మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ, కల్తీ ఆహారంతో ఆస్పత్రి పాలవుతున్న విద్యార్థుల గురించి ఈ ప్రభుత్వం ఎందుకు మాట్లాడదు?. మద్యం వద్దు, మెడికల్ కాలేజీలే ముద్దు అని జనం అంటున్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు.

## డిజిటల్ అరెస్ట్.. పౌరులపాలిట పెనుముప్పు

న్యూఢిల్లీ: వేగంగా అందుబాటులోకి వస్తున్న సాంకేతికత పోలీసింగ్ రూపురేఖల్నే మార్చి వేస్తోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్ నేరాలు పౌరులకు అత్యంత ప్రమాదకరమైనవిగా తయారయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల ప్రజలు ఇలాంటి వాటి బారినపడితే పోలీసులను తమకు సాయపడే ఏకైక మార్గంగా భావిస్తారన్నారు. రాష్ట్రపతి భవన్‌తో తనను కలుసుకున్న ఐపీఎస్ ప్రొబేషనరీ అధికారుల బృందంతో రాష్ట్రపతి మాట్లాడారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మన దేశ ఆర్థిక వృద్ధి నిలకడగా కొనసాగించడానికి, వేగవంతం చేయడానికి మరింత పెద్ద ఎత్తున ప్రభుత్వ మరియు ప్రైవేట్ పెట్టుబడులు అవసరమని రాష్ట్రపతి అన్నారు. ఏ రాష్ట్రంలోగానీ, ప్రాంతంలోకి గానీ పెట్టుబడులను ఆకర్షించేందుకు అత్యవసరమైంది మెరుగైన శాంతి భద్రతలేనని తెలిపారు. ఈ విషయంలో ప్రభావవంతమైన పోలీసింగ్ వ్యవస్థ అవసరం ఎంతో ఉంటుందని ముర్ము చెప్పారు. వికసిత్ భారత్ కల సాకారానికి భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే ఐపీఎస్ ప్రొబేషనరీలు కీలకంగా మారనున్నారని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికత కారణంగా పోలీసింగ్ వ్యవస్థ రూపురేఖలే మారిపోయాన్న రాష్ట్రపతి ముర్ము..పదేళ్ల క్రితం డిజిటల్ అరెస్ట్ అనే మాటను అర్థం చేసుకోవడం అసాధ్యంగా ఉండేదని, ఇప్పుడిది పౌరులపాలిట భయంకరమైన బెడదగా మారిందని చెప్పారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు భద్రతాధికారులు కృత్రిమ మేధ వంటి అత్యాధునిక సాంకేతికతను అలవర్చుకోవాల్సి ఉందన్నారు. అదే సమయంలో పోలీసులంటే భయపెట్టే వ్యవస్థగా కాకుండా సేవాభావం, సున్నితత్వం, సానుభూతితో పనిచేయాలని, ముఖ్యంగా సమాజంలోని అణగారిన వర్గాల భయాందోళనలను దూరం చేసి, అండగా నిలవాలని వారిని కోరారు. ప్రస్తుతం ఐపీఎస్ బ్యాచ్‌లోని 174 మంది ప్రొబేషనరీల్లో మహిళా అధికారులు అత్యధికంగా 62 మంది ఉండటంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు

## పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి

తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆయన సచివాలయంలో 'రైతు నేస్తం' కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మంచిర్యాల, కామారెడ్డి, నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ రైతులతో మంత్రి తుమ్మల మాట్లాడి వారి సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. పత్తి తేమ శాతం 20 వరకు ఉన్నప్పటికీ కొనుగోలు చేయాలని తాము కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్ కు విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీసీఐ ద్వారా 318 జిన్నింగ్ మిల్లులు నోటిఫై చేసి పత్తి కొనుగోళ్లకు ప్రారంభించామని అన్నారు.కాగా, నిన్న 72 జిన్నింగ్ మిల్లులలో 784 మంది రైతులకు చెందిన 1,623 మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు చేశామని తెలిపారు. పత్తి క్వింటాలు మద్దతు ధర రూ.8,110 చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. తేమ శాతం విషయంలో పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. 'కపాస్ కిసాన్' యాప్‌లో పత్తి రైతులు నమోదు చేసుకుని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలన్నారు. పత్తి కొనుగోళ్లలో సమస్యలంటే రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 5779కు సంప్రదించాలని అన్నారు. అదేవిధంగా నేటి నుంచి సోయాబీన్ కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని, ప్రైస్ సపోర్ట్ స్కీమ్‌లో మొక్కజొన్న, జొన్నలు చేర్చాలని సోయాపై ఉన్న పరిమితులు ఎత్తి వేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లుగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

## కవిత, రేవంత్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్లు

డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. కవిత చేపట్టిన 'జనం బాట' యాత్రపై ఆయన తీవ్రంగా స్పందించారు."అసలు కవిత ఎవరు? జాగృతి ఏంటి?" అని ప్రశ్నించారు. కవిత 'జనం బాట' యాత్ర తీహార్ జైలుకు దారితీస్తుందని, మూడు నాలుగేళ్లలో ఆమె ఆశయం నెరవేరుతుందని ఎద్దేవా చేశారు. గతంలో కాంట్రాక్టర్లు ఆమె వేధింపులకు భయపడి పారిపోయారని ఆరోపించారు. అణగారిన వర్గాల విద్యార్థులు ఎదగకూడదనే కుటిల ఆలోచనతోనే కల్వకుంట్ల కుటుంబం బీసీ, ఎస్సీ, ఎస్టీల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆపిందని విమర్శించారు. ఒక తరాన్ని మొత్తం అణగదొక్కిన చరిత్ర వారిదని మండిపడ్డారు.ఎమ్మెల్సీ పదవికి కవిత చేసిన రాజీనామాను వెంటనే ఆమోదించాలని బీజేపీ తరఫున మండలి ఛైర్మన్‌కు లేఖ రాస్తున్నట్లు అరవింద్ తెలిపారు. "రేవంత్ రెడ్డికి, కవితకు మధ్య ములాఖత్ ఏంటి? ఆమె రాజీనామాను ఎందుకు ఆమోదించడం లేదు?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కవితతో రేవంత్ రెడ్డి కొత్త పార్టీ పెట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారిద్దరూ బిజినెస్ పార్ట్‌నర్లు అని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు.ఇదిలా ఉండగా, ఎమ్మెల్సీ కవిత 'జనం బాట' పేరుతో తెలంగాణ వ్యాప్తంగా సుదీర్ఘ యాత్రకు శ్రీకారం చుట్టారు. తన మెట్టినిల్లు నిజామాబాద్ నుంచే ఈ యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర దాదాపు నాలుగు నెలల పాటు, వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు కొనసాగనుంది. ఈ పర్యటనలో తన తండ్రి కేసీఆర్ ఫొటో లేకుండా, కేవలం ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోతోనే ఆమె ప్రజల్లోకి వెళ్లడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

## గత ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జిల్లాల విభజన

రామాయపట్నం వంటి పోర్టులకు తప్పనిసరిగా రైల్వే అనుసంధానం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఉత్పత్తుల రవాణాను సులభతరం చేసేందుకు, లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేసేందుకు రైలు రవాణా కారిడార్లే కీలకమని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఆయన కూలంకషంగా చర్చించారు.రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్వే కారిడార్ల ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు, అమరావతి మీదుగా హైదరాబాద్-చెన్నై మార్గాల్లో ఈ ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు. అమరావతిలో నిర్మించనున్న అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానిస్తూ బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా, తిరుపతిని కలుపుతూ చెన్నై-బెంగళూరు హైస్పీడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఖరగ్‌పూర్ నుంచి చెన్నై వరకు నిర్మించ తలపెట్టిన డెడికేటెడ్ రైలు రవాణా కారిడార్ పనులపైనా ఆయన దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఉత్తర-దక్షిణ భారతాలను కలిపే మార్గాలపై దృష్టి సారించామని, ఇకపై తూర్పు-పశ్చిమ రాష్ట్రాలను అనుసంధానించే ప్రాజెక్టులకూ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

అమరావతి, గన్నవరంలో కొత్త టెర్మినళ్లు.. ఐకానిక్ స్టేషన్ల నిర్మాణం

రాజధాని ప్రాంతంలో రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా అమరావతి, గన్నవరంలో నూతన రైల్వే కోచింగ్ టెర్మినళ్ల నిర్మాణానికి రైల్వే శాఖ చేసిన ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు. వీటి నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. విజయవాడ, గుంటూరు నగరాల్లోనూ కోచింగ్ టెర్మినళ్లను విస్తరిస్తున్నట్లు అధికారులు వివరించారు. మరోవైపు, రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి రైల్వే స్టేషన్లను 'ఐకానిక్ స్టేషన్లు'గా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నూతన రాజధాని అమరావతిలో నిర్మించే రైల్వే స్టేషన్‌ను కూడా వినూత్న డిజైన్‌తో నిర్మించాలన్నారు. తిరుపతిలో ప్రయాణికుల సౌకర్యార్థం స్కైవాక్ నిర్మించాలని, విశాఖలో జ్ఞానాపురం వైపు స్టేషన్‌ను అభివృద్ధి చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్యలను అధిగమించవచ్చని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా 73 స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద ఆధునీకరిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, పుష్కరాల కోసం వివిధ ప్రాంతాల నుంచి 1,012 ప్రత్యేక రైళ్లు నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని వారు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ శ్రీవాస్తవ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారురాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం రూ.33,630 కోట్ల విలువైన రైల్వే పనులు వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. ఈ కీలక ప్రాజెక్టులను వేగవంతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ఈ సమీక్షలో పలు ముఖ్యమైన రైల్వే లైన్ల పనుల పురోగతిపై అధికారులు నివేదిక సమర్పించారు. ముఖ్యంగా నడికుడి-శ్రీకాళహస్తి, గుంటూరు-గుంతకల్ డబ్లింగ్, గుణదల-ముస్తాబాద్ బైపాస్, రాయదుర్గ్-తుముకూరు మధ్య కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులు ఎంతవరకు వచ్చాయో చర్చకు వచ్చింది. వీటితో పాటు, రాష్ట్రంలో కొత్తగా చేపట్టాల్సిన రైల్వే లైన్లు, అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద రైల్వే స్టేషన్ల అభివృద్ధి, రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ), అండర్ బ్రిడ్జి (ఆర్ యూబీ)ల నిర్మాణానికి సంబంధించి రైల్వే శాఖకు పంపిన ప్రతిపాదనలపైనా సమీక్షించారు.ఈ సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ శ్రీవాస్తవ, తూర్పు, దక్షిణ కోస్తా రైల్వేలకు చెందిన పలువురు కీలక అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం, రైల్వే శాఖ సమన్వయంతో పనిచేయాలని ఈ సమావేశంలో అభిప్రాయపడినట్లు సమాచారం.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.నీటిపారుదల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ రివ్యూ మీటింగ్?లో మంత్రి ఉత్తమ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ మాణిక్‌రాజ్, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ పంపిన లేఖపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించిన రేవంత్ రెడ్డి వాటిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టువారీగా విశ్లేషణలు చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. ప్రాజెక్టులవారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించాలని సీఎం నిర్ణయించారు.ఈ సమీక్షలో తుమ్మిడిహట్టి వద్ద చేపట్టాల్సిన ప్రాజెక్టుపై సీఎం చర్చించారు. తమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80 టీఎంసీల నీటిని తరలించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు నీరు, తాగు నీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని, ఇందుకు పాత పనులను ఉపయోగించుకుంటూ ముందుకు వెళ్లేందుకు అంచనాలను తయారు చేయాలని సూచించారు. సుందిళ్లను రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తెచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేందుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆజ్ఞాపించారు సీఎం రేవంత్‌రెడ్డి.అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై ఈరోజు జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు సీఎం. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు.

## హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూత

బంధువులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం ఉంచారు. ఈ విషయం తెలియగానే పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఇతర రాజకీయ ప్రముఖులు ఆయన నివాసానికి చేరుకుని సత్యనారాయణ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్నారు. హరీశ్ రావును, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.వయోభారం సమస్యలతో ఇవాళ తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. అయితే, సత్యనారాయణ స్వగ్రామం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి. ఈ సందర్భంగా హరీశ్‌రావు తండ్రి మృతి పట్ల మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి కేటీఆర్ , బీఆర్ఎస్ ముఖ్య నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. అయితే, హైదరాబాద్ కోకాపేట్‌లోని హరీశ్‌రావు స్వగృహం క్రిన్స్ విల్లాస్‌లో సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శనార్థం ఉంచారు. మరోవైపు సత్యనారాయణ భౌతికకాయానికి నివాళులర్పించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హరీష్‌రావు ఇంటికి ఒక్కొక్కరుగా చేరుకుంటున్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం ఊపందుకుంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి.ఈ క్రమంలో కారును పోలిన గుర్తులను ఎన్నికల కమిషన్ స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించడం బీఆర్ఎస్ పార్టీని షాక్?కు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి దింపుడు కళ్ళం ఆశతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఇండిపెండెంట్ అభ్యర్థులను పెట్టారని ఆ అభ్యర్థులకు కారును పోలిన రోడ్ రోలర్, చపాతీ రోలర్, సబ్బు పెట్టే గుర్తులు ఉన్నాయన్నారు. వృద్ధులను తికమకపెట్టి బీఆర్ఎస్ ఓట్లను చీల్చేందుకే కాంగ్రెస్ పార్టీ ఉపాయంతో స్వతంత్ర అభ్యర్థులను బరిలోకి దింపిందని హరీశ్ రావు ఆరోపించారు. ఈ స్వతంత్ర అభ్యర్థులకు కారును పోలిన రోడ్ రోలర్, చపాతీ రోలర్, సబ్బు పెట్టే గుర్తులు వచ్చాయని అందువల్ల జూబ్లీహిల్స్ లో వృద్ధులు జాగ్రత్తగా చూసుకుని మూడో నంబర్?లో ఉన్న కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. బ్యాలెట్?పై పై నుండి మూడో నెంబర్ బీఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తు ఉంటే కింది నుండి మూడో సింబల్ రోడ్ రోలర్ గుర్తు ఉందన్నారు. జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వం రాదు కానీ తాను ప్రజలకు మోసం చేశానని రేవంత్ రెడ్డికి అర్థం కావాలన్నారు. ఇవాళ తెలంగాణ భవన్?లో రజక సంఘం కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొని మాట్లాడారు.రెండు సంవత్సరాల రేవంత్ రెడ్డి పాలన చూసిన తర్వాత బూతులు తప్ప ఏం లేవని ప్రజలు భావిస్తున్నారని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారంటే ప్రజలు చెవులు మూసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇన్ని తిట్లు తిన్న ముఖ్యమంత్రిని నేనెప్పుడూ చూడలేదన్నారు. అడ్డమైన మాటలు మాట్లాడి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డిని ఇప్పుడు ప్రజలు అదే భాషలో తిడుతున్నారన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీల గ్యారెంటీ కార్డు ఇచ్చి బాండ్ పేపర్ మీద రాసి 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు. కానీ ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు.

## ఇది గత ఏడాదిన్నరగా సాగుతున్న వ్యవహారమే!

ఒక స్పష్టమైన తేడా ఉంది. చంద్రబాబు దాదాపు రోజు ఎక్కడో చోట ఉపన్యాసం ఇస్తుంటారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ఆయన అలవాటు అది. ఆయన ఏ ఆరోపణ అయినా ఆధారాలతో నిమిత్తం లేకుండా చేయగలరు. కాని జగన్ అందుకు పూర్తి భిన్నంగానే ఉంటారు. రోజూ మీడియాలో కనిపించాలన్న తాపత్రయం వైఎస్ జగన్‌కు ఉండదు. పక్షానికో, నెలకో మీడియాతో మాట్లాడినా లేదంటే ఏదైనా కార్యక్రమంలో పాల్గొన్నా.. ఆ సందర్భంగా ఏమి చెప్పదలిచినా అత్యధిక శాతం ఆధారాలతో సహా తన వాదన వినిపిస్తారు. జగన్ చెప్పే విషయాలను ఖండించలేక తెలుగుదేశం పార్టీ నేతలు ఏవేవో ఇతర పిచ్చి విమర్శలు చేస్తుంటారు. మొత్తం అంశాన్ని డైవర్ట్ చేయాలని తాపత్రయపడుతుంటారు. ఇది గత ఏడాదిన్నరగా సాగుతున్న వ్యవహారమే!. కొద్ది రోజుల క్రితం జగన్ మీడియా సమావేశంపెట్టి కొన్ని అంశాలపై సమగ్రంగా మాట్లాడారు. ఆ సందర్భంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేయతలపెట్టిన గూగుల్ డాటా సెంటర్.. దాని మూలం ఎక్కడ నుంచి వచ్చింది?.. తన హయాంలో వచ్చిన ఆదాని డేటా సెంటర్ కు దీనికి ఉన్న లింక్ ఏమిటి?.. విశాఖకు తన హయాంలో జరిగిన మంచి ఏమిటి?.. తదితర విషయాలపై సాక్ష్యాధారాలు చూపిస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన గూగుల్ డాటా సెంటర్ ను స్వాగతించిన తీరు ఆసక్తికరంగా ఉంది. దాని వల్ల ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి పేరు వస్తుందా? రాదా? అనేదానితో నిమిత్తం లేకుండా రాష్ట్ర ప్రయోజనాలే ప్రాతిపదికగా ఆయన స్వాగతించడం విశేషం. అదే సమయంలో.. తాను తీసుకు వచ్చిన అదాని డాటా సెంటర్‌కు కొనసాగింపే ఈ గూగుల్ డాటా సెంటర్ అని సశాస్త్రీయంగా రుజువు చేశారాయన. అక్టోబర్ మొదటివారంలో గూగుల్ సంస్థ ఎపి ప్రభుత్వ ఐటి కార్యదర్శికి ఒక లేఖ రాస్తూ అదానీ సంస్థలకు భూములు కేటాయించాలని కోరిన విషయాన్ని జగన్ బహిర్గతం చేశారు. అంతవరకు ఇదేదో గూగుల్ సంస్థ నేరుగా వచ్చి పెట్టుబడులు పెడుతున్నదని భ్రమించినవారికి నిజం ఏమిటో తెలిసినట్లైంది. అదానీ డాటా సెంటర్‌కు తన హయాంలో జీవో ఇచ్చి శంకుస్థాపన చేసిన వైనం, అలాగే సీ సబ్ కేబుల్ ను సింగపూర్ నుంచి తీసుకు రావడానికి ఆ దేశప్రభుత్వంతో తన హయాంలో జరిగిన సంప్రదింపుల లేఖలుమొదలైన వాటన్నింటిని ప్రజలకు చూపించారు. ఇప్పుడు రూ. 87 వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నది ఆ అదానీ గ్రూపేనని.. మొత్తం నిర్మాణం పూర్తి అయిన తర్వాత గూగుల్ దానిని లీజుకు తీసుకుంటుందని ఆయన తెలిపారు. చంద్రబాబు మాత్రం అదానీ పట్ల కనీస కృతజ్ఞత చూపలేదని, అదానీ పేరు చెబితే తనకు(జగన్‌కు) ఎక్కడ పేరు వస్తుందోననే అలా చేశారని వివరించారు. నిజంగానే అంత పెద్ద కార్యక్రమం జరుగుతుంటే అదానీకి ప్రాధాన్యత ఇవ్వకుండా చంద్రబాబు జాగ్రత్తపడడం అందరి దృష్టిని ఆకర్షించింది. టీడీపీ నేతలు ఈ గూగుల్ డేటా సెంటర్ ను చంద్రబాబు, లోకేష్ లు సాదించారన్న ప్రచారం చేస్తున్న తరుణంలో దానిని జగన్ పటాపంచలు చేసినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఏమి చేశారన్నదానితో సంబంధం లేకుండా గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్.. విశాఖ డేటా సెంటర్ విషయంలో ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు తప్ప ఎక్కడా చంద్రబాబు, లోకేష్‌ల పేర్లు ప్రస్తావించకపోవడం గమనించాల్సిన అంశం. ఇది ఆ ఇద్దరికీ నిరాశ కలిగించి ఉండొచ్చు. ఒక వేళ సుందర్ పిచాయ్ వీరికి నేరుగా లేఖ రాసి ఉంటే గనుక.. ఎల్లో మీడియా భూమ్యాకాశాలు జగన్ చాలా స్పష్టంగా డాటా సెంటర్ వల్ల ఉద్యోగాలు రావని, తదితర సంస్థలు ఏర్పాటు చేసి 25 వేల మందికి ఉపాధి కల్పించాలన్న షరతు పెట్టామని చెప్పారు.

## బ్రాండిక్స్ సంస్థను ఆదుకునే చర్యలు తీసుకుంటాం

మొంథా తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారమైన వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం ఎప్పటికప్పుడు సహాయక చర్యలను చేపట్టింది.తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తోంది. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తుఫాను తీవ్రతపై సమీక్షిస్తున్నారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం ద్వారా రాష్ట్రంలోని జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని మంత్రి తెలిపారు. అంతేకాకుండా పరిస్థితులను అంచనా వేస్తూ సహాయ, పునరావాస చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాల్లోని ప్రత్యేక అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వివరాలను తెలుసుకుంటున్నామని వెల్లడించారు. ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కూటమి నేతలు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.లరాష్ట్రానికి తలమానికంగా ఉన్న ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ బ్రాండిక్స్ ఇండియా సంస్థ ట్రంప్ టారిఫ్ ల కారణంగా నష్టపోతోందని ఆ సంస్థ ఇండియా డైరెక్టర్ పి.సి.దొరస్వామి అన్నారు.టారిఫ్ లు సంస్థ ఆదాయాన్ని దెబ్బతీశాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించారు. ట్రంప్ టారిఫ్ ల కారణంగా దేశవ్యాప్తంగా దుస్తుల తయారీ రంగం ఇబ్బందులను ఎదుర్కొంటోందని దొరస్వామి మంత్రి నారా లోకేష్ కు తెలిపారు. తమ పరిశ్రమను ఆదుకునేందుకు ప్రభుత్వ సహకారం కావాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్ సంస్థను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పరిస్థితిని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో చర్చించి పరిశ్రమను కాపాడే ప్రయత్నం చేస్తామన్నారు. అందులో భాగంగా తక్షణ ఉపశమన చర్యలు చేపట్టేందుకు హామీనిచ్చారు.మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.మొంథా తుపాన్‌పై హోంమంత్రి అనితతో కలిసి మీడియాతో మాట్లాడారు. మంత్రులు, అధికారులు అంతా సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా నిత్యం పరిస్థితిని తెలుసుకుంటున్నారని అన్నారు. వర్ష ప్రభావంతో ఆకస్మికంగా వాగులు పొంగి ప్రవహించే అవకాశం ఉన్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా అధికారులకు లోకేష్ సూచించారు. అవసరం అయితే ఆర్మీని రంగంలోకి దించుదామని చెప్పారు. గతంలో వచ్చిన తుపాన్ల కారణంగా జరిగిన నష్టాన్ని బేరీజు వేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం మొంథా తుపాను కోస్తాంధ్ర తీరానికి అత్యంత సమీపంగా వస్తోందని.. ఈ అర్ధరాత్రికి కాకినాడకు దక్షిణంగా చేరుకుని తీరాన్ని దాటే అవకాశముందని అధికారులు ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారని తెలిపారు. ప్రస్తుతం కాకినాడ, మచిలీపట్నం, విశాఖ తదితర తీరప్రాంతాల్లో వర్షాలు, గాలుల తీవ్రత ఎక్కువగా ఉందని తెలిపారు. ఈ తుపాన్ దాదాపు 40 లక్షల మందిపై ప్రభావం చూపుతోందని అన్నారు.

## రైతులు నష్టపోతే ఆదుకుంటాం

విజయవంతంగా అధిగమించామని గుర్తు చేశారు. రైతులు అనవసర ఆందోళనలకు గురై బాధపడొద్దని విన్నవించారు. పంట నష్టం వాటిల్లితే అందుకు తగిన పరిహారం ప్రభుత్వం ఇస్తుందన్నారు. అంతేకాకుండా రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్వసన్నద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాలను ఆపడం మన చేతిల్లో లేదని... కానీ ప్రజల ప్రాణాలు, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవడం మాత్రం ప్రభుత్వ బాధ్యతని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. నాడు మీడియాతో మాట్లాడుతూ.. తుపాను పరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ... పోలీసు, రెవెన్యూ శాఖలతో అనుసంధానమై పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. తీవ్ర ప్రభావిత ప్రాంతాల్లో రిహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేశామని.. సాయంత్రం ఐదు గంటల తర్వాత రోడ్లన్నీ బ్లాక్ చేస్తామని ప్రకటించారు. భవనాలు కలిగిన వారు పేద కుటుంబాలకు తాత్కాలిక ఆశ్రయం కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారని చెప్పారు. విద్యుత్ స్తంభాలు, లైన్లు పునరుద్ధరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మంత్రి తెలిపారు.ఎక్కడైనా చెట్లు కూలినా, రహదారులు మూసుకుపోయినా ఎన్డీఆర్ఎఫ్ దళాలు తక్షణమే చర్యలు తీసుకుంటాయని అన్నారు. నర్సాపురం, రాజోలులో తుపాను తీరం తాకే అవకాశం ఉన్న నేపథ్యంలో సాయంత్రం 5 గంటల తర్వాత ప్రజలంతా ఇండ్లకు చేరుకోవాలని సూచించారు. తుపాను సమయంలో ఎవరూ బయటకు రాకూడదని హెచ్చరించారు. ఆహారం, పాలు, తాగునీరు అన్ని పునరావాస కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని మంత్రి తెలిపారు. రైతాంగం, ఆక్వా రంగం ఆందోళన చెందవద్దని... పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. 'ఇది ఒక విపత్తు.. కానీ మనం కలిసికట్టుగా ఎదుర్కోవాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.పరిహారం ఇచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు.తప్పు బీఆర్ఎస్ చేసిందా? కాంగ్రెస్ చేసిందా? అని కాదని.. ఇక్కడ ప్రజలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి జరగాలని మాత్రమే తాను ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగతా పనులు ఈ ప్రభుత్వం చేస్తుందా? లేదా? చెప్పాలని ప్రశ్నించారు. జనంబాటలో భాగంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉద్దండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులతో మాట్లాడారు. తెలంగాణ రాకముందు మహబూబ్ నగర్ లో నీళ్ల కరువు ఎలా ఉండేదో అందరికీ తెలుసని చెప్పారు. వందల ఎకరాలు ఉన్న వారు కూడా నీళ్లు లేక వలస పోయారని ఆనాటి రోజులను గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారానీటి సమస్యలను అధిగమించామని చెప్పారు. కృష్ణా నది నీళ్లను వినియోగించుకోవాలని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కేసీఆర్ చేపట్టారని తెలిపారు. ఉద్దండాపూర్ రిజర్వాయర్ సహా అన్ని పనులు 80 శాతం వరకు అప్పుడే పూర్తయ్యాయని అన్నారు.

# పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, అక్టోబర్ 28 (శ్రీచక్ర)**: పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యార్థులకు సూచించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కోడుమూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్ పాఠశాలలోని వంట గది కి వెళ్ళి, కూరగాయలను పరిశీలించి మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా అని ప్రధానోపాధ్యాయిని ని అడిగి తెలుసుకున్నారు..శుచిగా, రుచిగా, నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు..భోజనం తయారు చేసే వారికి సక్రమంగా వేతనాలు అందుతున్నాయా అని విచారించారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థిని లతో మాట్లాడారు..ఉపాధ్యాయులు లేకుండా కేవలం విద్యార్థిని లను మాత్రమే గదిలో ఉంచి వారితో మాట్లాడారు..ఇంగ్లీష్ లో వారి ప్రతిభా సామర్థ్యాలను పరిశీలించారు. కొంతమంది విద్యార్థినిలు తమ సామర్థ్యాలను ఇంకా మెరుగుపరచుకోవాలని కలెక్టర్ సూచించారు..అలాగే విద్యా బోధన, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బాగా చదువుకుని అందరూ పాస్ అవాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థిని లకు మెరుగైన విద్యా బోధన అందించాలని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థిని ల సంఖ్య ఎక్కువగా ఉండడంతో మధ్యాహ్న భోజనం సమయంలో నీటి సమస్య ఉందని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, డీఎంఎఫ్ నిధుల కింద బోర్ మంజూరు చేసి వారం లోపు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇందిరా దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులు మిశ్రమ పంటలు సాగు చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, అక్టోబర్ 28 (శ్రీచక్ర)**: రైతులు ఒకే పంట రకం మీద ఆధారపడకుండా, భూమి పరిస్థితులకు అనుగుణంగా రెండు లేదా మూడు రకాల పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రైతులకు అవగాహన కల్పించారు.. మంగళవారం పత్తికొండ మండలం కోతిరాళ్ల గ్రామంలో పత్తి పంటను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు మూడు పంటల సాగుతో రైతులకు ఉత్పత్తి, ఆదాయం పెరగడంతో పాటు నేల సారవంతం అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఒకటే పంట రకం సాగు చేసి దాని మీద ఆధారపడడం వల్ల నష్ట పోయే అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు. పత్తి పంట సాగు చేయడానికి ఎకరానికి ఎంత ఖర్చు అయింది, ఇప్పటివరకు ఎన్ని కోతలు చేశారు, ఎకరానికి ఎంత లాభం వచ్చిందని కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు...మొంథా తుఫాన్ నేపథ్యంలో రైతులంతా అప్రమత్తంగా ఉండి అధికారులు చెప్పే సూచనలు, సలహాలు పాటించాలని కలెక్టర్ రైతులకు తెలియజేశారు.. ఎవరైనా పంట కోతలు మరియు వ్యవసాయ పనులు ఉన్నట్లయితే మరో రెండు రోజుల పాటు వాయిదా వేసుకోవాలని కలెక్టర్ రైతులకు తెలియజేశారు..

**ప్రతి ఒక రైతు ఖచ్చితంగా ఈ క్రాప్ నమోదు చేసుకోండి**

పత్తికొండ మండలం దూదేకొండ గ్రామంలోని వ్యవసాయ ఉత్పత్తి నిల్వల భవనంలో రైతులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడుతూ ప్రతి రైతు ఖచ్చితంగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు.... ఇప్పుడు వర్షాలు ఉన్నందున ఏ పంట కూడా కోయవద్దు అని కలెక్టర్ రైతులకు సూచించారు.. రైతులు ఒకటే పంట సాగు చేయకుండా 2, 3 రకాల పంటలు సాగు చేయడంతో పాటు పాడి పశువులను పెంచుకోవాలని, అందుకు అవసరమైన లోన్ సదుపాయం కూడా కల్పిస్తామని కలెక్టర్ రైతులకు సూచించారు.. ఈ అంశం పై రైతులకు బాగా అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు..పందికోన రిజర్వాయర్ నుండి నీరు సరిగా రావడం లేదని నీరు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కలెక్టర్ ను కోరారు.. సొసైటీ, సంఘాల ద్వారా సి సి ఆర్ సి కార్డు దారులకు రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కౌలు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు.. రైతులు తన దృష్టికి తీసుకొని వచ్చిన వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు... కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, పత్తికొండ మండల వ్యవసాయ అధికారి వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి పంటను తప్పనిసరిగా ఈ-క్రాప్ లో నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు,అక్టోబర్ 28 (శ్రీచక్ర)**: ప్రతి పంటను తప్పనిసరిగా ఈ-క్రాప్ లో నమోదు చేయాలని కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం తుగ్గలి మండలం రాతన గ్రామంలో రైతులు ఉల్లి గ్రేడింగ్ చేస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతు తమ పంట వివరాలను తప్పనిసరిగా ఈ-క్రాప్ యాప్ ద్వారా నమోదు చేయించుకోవాలని, తద్వారా పంట బీమా, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని సూచించారు..రైతులతో నేరుగా మాట్లాడుతూ... పంటల వ్యయాలు, మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉల్లి పంట సాగు ఎకరాకు సుమారు రూ.75 వేల నుండి రూ.1 లక్ష వరకు ఖర్చు అవుతుందని రైతులు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. మండల పరిధిలో మొత్తం 21 వేల మంది రైతులు 25 వేల హెక్టార్లలో పంటలు సాగు చేస్తున్నారని, అందులో



ప్రధానంగా కందులు, సజ్జలు, పత్తి, టమోటా, ఉల్లి పంటలు ఉన్నాయని తెలిపారు. అలాగే, ఉల్లి పంట విషయంలో 941 మంది రైతులు 2051 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేస్తున్నారని, మండల వ్యవసాయ శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు. పంటలసాగులో రైతుల శ్రద్ధ, కష్టపడి పనిచేసే తీరును కలెక్టర్ ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి



మాట్లాడుతూ..పంటల సాగును వంద శాతం ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని, రైతులకు అవగాహన కల్పించి, సకాలంలో ఈ క్రాప్ నమోదు జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల విద్య, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలి



### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, అక్టోబర్ 28 (శ్రీచక్ర)**: విద్యార్థినుల విద్య, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం తుగ్గలి మండలం రాతన గ్రామంలో ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా వంట గదిని పరిశీలిస్తూ మెనూ ప్రకారమే స్నాక్స్ ఇస్తున్నారా? భోజనం ఇస్తున్నారా?? అని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు... విద్యార్థులకు వండిన అన్నం, పప్పు, క్యాబేజ్ కర్రీ లను కలెక్టర్ గారు రుచి చేసి బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు ... ప్రతి రోజు ఈ విధంగానే రుచిగా భోజనం చేసి విద్యార్థులకు పెట్టాలని కలెక్టర్ ఉపాధ్యాయులను, వంట సిబ్బందిని ఆదేశించారు.. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, తదితర వాటిని అందచేశారా అని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.. దోమలు విద్యార్థుల గదిలోకి రాకుండా మెష్ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులతో మాట్లాడుతూ రోజు భోజనం ఏ విధంగా పెడుతున్నారు?? భోజనం రుచిగా ఉంటుందా?? పాఠాలు ఏ విధంగా బోధిస్తున్నారు?? ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థం అవుతున్నాయా?? 9వ తరగతి పరీక్షలో ఎన్ని మార్కులు వచ్చాయి?? ఏమైనా సమస్యలు ఉన్నాయా?? అనే విషయాలను కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు మెడికల్ చెక్ అప్ కరెక్ట్ గా చేయించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల బాత్రూమ్ లలో రన్నింగ్ వాటర్ కావాలని, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని, వర్షం పడితే డ్రైనేజ్ ఓవర్ ఫ్లో అవుతుందని బాగు చేయించాలని, వాచ్ మెన్, ఏఎన్ఎం కావాలని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సంబంధిత సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఎమ్ ఈ ఓ మాలతి, హెడ్ మాస్టర్ రోజా రాణి తదితరులు పాల్గొన్నారు..



# మొంతా తుఫాను ప్రభావంతో ప్రజలలు అందరూ అప్రమత్తంగా ఉండాలి

### బిజెపి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి

**మార్కాపురం అక్టోబర్ 28 శ్రీ చక్ర**: మార్కాపురం మొంతా తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : బీజేపీ మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి. మొంతా తుఫాను తీవ్రంగా విజృంభిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు, గాలివానలు కొనసాగుతున్నాయి. సముద్ర తీర ప్రాంతాలు ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు పూర్తి అప్రమత్తతతో ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు తమ భద్రత కోసం పునరావాస కేంద్రాలకు లేదా సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారుతున్నాయి. తుఫాను తీవ్రత తగ్గేవరకు ప్రజలు ఇంటి బయటకు రావద్దని, ప్రభుత్వ సూచనలను ఖచ్చితంగా పాటించాలని ఆయన పునరుద్ఘాటించారు. తీరప్రాంత ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ యంత్రాంగం సూచనలను పాటించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలు పునరావాస కేంద్రాలకు తరలివెళ్లి సురక్షితంగా ఉండాలని. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా, సముద్రంలోకి ప్రయాణించకుండా ఉండాలని కోరారు.. మరోవైపు ప్రభుత్వం వేగంగా స్పందించి తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ప్రారంభించిందని.. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, వైద్య, పంచాయతీ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నాయని. ఇంతటి సంక్షోభ సమయంలో ప్రజల రక్షణ కోసం రాత్రింబగళ్లు శ్రమిస్తున్న అధికారులు, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, అని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.



# తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన టీడీపీ నాయకులు



### ఏ ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది..

**మార్కాపురం,అక్టోబర్ 28: శ్రీ చక్ర**: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మెంథా తుఫాను ప్రభావం వల్ల పట్టణంలోని 14, 15 మరియు 16 వ వార్డ్ ల ను తెలుగుదేశం పార్టీ నాయకులుపరిశీలించారు..గుడిసెలలో నివాసం ఉంటున్న ప్రజల దగ్గరకు వెళ్లి వాళ్ల యోగ క్షేమాలను అడిగారు..వారికి ఈ తుఫాను వల్ల ఎటువంటి ఇబ్బందులు ఏవైనా ఉన్నాయా అని తెలుసుకొని అటువంటి ఇబ్బందులు ఉంటే వారిని రాష్ట్ర ప్రభుత్వము ఎంతో పకడ్బందీగా ఎటువంటి ప్రాణ నష్టం గానీ ఆస్తి నష్టం గానీ జరగకుండా ఉండేందుకు వీలుగా పునరావస కేంద్రాలను ఏర్పాటు చేయడంజరిగిందనితెలియజేశారు..ఆ ప్రాంత ప్రజలకు భరోసా గా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలోపట్టణతెలుగుదేశంపార్టీయూత్అధ్యక్షులు దొడ్డ దుర్గేష్ రెడ్డి,15 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిఓబినబోయినరామాంజనేయులు,14 వ వార్డు ఇన్చార్జి అనిల్ కుమార్, 16 అవార్డు ఇన్చార్జి చల్లగాలి సాగర్,పట్టణ నాయకులు అరకల సుబ్బారెడ్డి,నందం శేఖర్,బల్లానిరమణ,అల్లూరయ్య,దుద్దుకూరినారాయణ,చిత్తారిఅల్లూరయ్య,ఆర్పీలు పాల్గొన్నారు....

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగదనం సహారా ఫౌండేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు


### డాక్టర్ షేక్ మహబూబ్ వలి నియామకం



**మార్కాపురం అక్టోబర్ 29 శ్రీ చక్ర:** మార్కాపురం యోగదనం సహారా సమితి ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి. "నేతృత్వ అనుభవం,మీయొక్క విజయాలు, మరియు సామాజిక సేవ రంగంలో మీరు చేస్తున్న సేవలను గమనించి యోగదనం సహారా సమితి ఫౌండేషన్ కమిటీ మీకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగదనం సహారా సమితి రాష్ట్ర అధ్యక్షులు గా నియమిస్తున్నట్లు అధికారిక ప్రకటన పంపించారు". మరియు మీ యొక్క నేతృత్వంలో యోగదనం సహారా సమితి ఫౌండేషన్ బాగా అభివృద్ధి చెందుతుందని మేము ఆశిస్తునం అని పేర్కొన్నారు, 2 సంవత్సరాలు అధ్యక్షులు గా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు.10 రాష్ట్రాల అధ్యక్షులు ప్రకటించడం జరిగింది అందుల్లో నాపేరు ఉండడం చాలా సంతోషంగా ఉంది. నామీద నమ్మకంతో ఈబాధ్యతలు ఇచ్చిన యోగదనం సహారా సమితి ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వారికి నాయొక్క కృతజ్ఞతలు తెలుపుతున్నాను. యోగదనం సహారా సమితి ఫౌండేషన్ అభివృద్ధి చెందడానికి నావంతు కృషి చేస్తాను.

# మొంథా తుఫాను పై ప్రజలు జాగ్రత్త గా ఉండండి.

### రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్- తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు.దేవలూటి శంకర్..



**మార్కాపురం అక్టోబర్ 29 శ్రీ చక్ర:** మార్కాపురం... మొంథా తుఫాను పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ -తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా దేవలూటి శంకర్ మాట్లాడుతూ తుఫాను కారణంగా అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగాఉండాలనితెలిపారు..గ్రామాలలోచెరువులు,నీటికుంటలు,వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున చేపల వేటకు వెళ్లరాదని సూచించారు..ప్రజలు ఇళ్లలోనేసురక్షితంగాఉండాలన్నారు..మొంథా తుపాన్ పూర్తయ్యే వరకు ప్రజలు తగుజాగ్రత్తలుపాటించాలని ఆయన తెలిపారు..తుఫాను సమయంలో విద్యుత్ తీగలు తెగిపోవడం,చెట్లుకూలడం,రహదారులు జారే అవకాశం ఉందని తెలిపారు..ప్రజలు అత్యవసరమైన పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలనిశంకర్ప్రజలకుసూచించారు..

# చెంచుల కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించిన అధికారులు



**మార్కాపురం అక్టోబర్ 29 శ్రీ చక్ర:** మార్కాపురం మండలం పెద్ద నాగులవరం గ్రామములో ఉన్నటువంటి చెంచు కుటుంబాలకు సంబంధించిన గృహములు కురుస్తూ నివాసం ఉండలేని పరిస్థితి మార్కాపురం మండల టీం దృష్టికి వచ్చినది. వెంటనే ఇంచార్జ్ సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, తహసీల్దార్ చిరంజీవి, ఎంపీడీఓ బాల చెన్నయ్య, మునిసిపల్ కమీషనర్ నారాయణ రావు ఇతర అధికారులు సచివాలయ సిబ్బంది 30 మంది చెంచు వాసులను ప్రభుత్వ పాఠశాల నందు పునారావాస కేంద్రం ఏర్పాటు చేసి వారికి భోజనాలు మరియు మౌలిక వసతులు కల్పించడమైనది. అలాగే మెడికల్ క్యాంపు కూడాను ఏర్పాటు చేయడమైనది.

# పునరావాస కేంద్రాలను పరిశీలించిన కమిషనర్ మౌర్య



**తిరుపతి,అక్టోబర్ 28(శ్రీచక్ర):** మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఇబ్బంది పడే ప్రజల సౌకర్యార్థం నగరంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జాయింట్ కలెక్టర్ (ఇంచార్జి), కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం అధికారులతో కలసి పరిశీలించారు. పునరావాస కేంద్రాల్లో అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉన్న ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, ఏదైనా ఇబ్బంది వస్తే వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో త్రాగునీరు, ఆహారం, విద్యుత్, వసతీ సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ అధికారులు సేతు మాదవ్, రవి, ఆర్.ఐ లు, తదితరులు ఉన్నారు. హెల్ప్ లైన్ నంబర్లు.. 0877-2256766, 9000822909 మొంతా తుఫాన్ వలన ప్రజల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు.(1). పార్వతి పురం, ప్రగతి నగర్ - పార్వతీపురం మునిసిపల్ స్కూల్. (2). కె. బి. ఆర్.నగర్ - తుడా క్వార్టర్స్ ప్రభుత్వ పాఠశాల. (3).నవోదయ కాలనీ - కొత్తపల్లి ప్రైమరీ స్కూల్. (4). ఆటోనగర్, గొల్లవాణిగుంట,పూలవాణిగుంట, కోరమేనుగుంట - రాజీవగాంధీ స్కూల్, కోరమేనుగుంట స్కూల్, ఆర్.ఎస్.ఇంగ్లీష్ మీడియం స్కూల్, రేణిగుంట రోడ్డు సచివాలయం.(5).స్కావేంజెర్స్ కాలనీ, అబ్బన్న కాలనీ - మునిసిపల్ స్కూల్, ప్రియదర్శిని ఇంగ్లీష్ మీడియం స్కూల్, మధురనగర్ 33వ సచివాలయం(6).ఎర్రమిట్ట, సంజయ్ గాంధీ కాలనీ, శ్రీరామ్ నగర్ - మునిసిపల్ స్కూల్, జిల్లా పరిషత్ స్కూల్ సత్యనారాయణ పురం.(7) తెల్లగుంట - డి-అడిక్షన్ సెంటర్.(8). ఎర్రమిట్ట శివజ్యోతినగర్ - రత్నం స్కూల్, సత్యనారాయణపురం.(9)సంజీవయ్య నగర్ - సింగాలగుంట మునిసిపల్ స్కూల్.(10)ఉప్పంగి.హరిజనవాడ, శ్రీనివాసపురం, రేణిగుంట రోడ్డు - ఉప్పంగి హరిజనవాడ మునిసిపల్ స్కూల్.(11)యశోదనగర్ - లిటిల్ ఏంజెల్స్ హై స్కూల్.

# భక్తిమార్గంతోనే జీవితానికి ధన్యత

### ఇస్కాన్ ధర్మప్రచారకులు కీర్తిరాజదాస్ స్వామి

### ఆలూరులో ప్రారంభమైన తి.తి.దే. ధార్మిక కార్యక్రమాలు



**ఆలూరు, అక్టోబర్ 28(శ్రీచక్ర):** భక్తిమార్గంతోనే జీవితానికి ధన్యత చేకూరుతుందని, ప్రతివ్యక్తి భక్తిమార్గంలో నడవాలని ఇస్కాన్ ధర్మప్రచారకులు కీర్తిరాజదాస్ స్వామి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన ఆలూరులోని శ్రీ సాయిబాబా మందిరం నందు ధార్మిక కార్యక్రమాలు మొదటి రోజు వారు భాగవతంలోని కార్తిక దామోదరలీలపై ప్రవచించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ మంగళవారం నుండి శుక్రవారం వరకు ప్రతిరోజు సాయంత్రం ప్రవచనాలు మరియు భజనలు శుక్రవారం ఉదయం 10 గంటలకు గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి జి. శ్రీనివాసులు రెడ్డి, వై. వీరభద్ర గౌడ్, పి.రామాంజనేయరెడ్డి, ఒ.వీరభద్ర గౌడ్, విశ్వహిందూ పరిషత్తు మఠమందిర ప్రముఖ్ భరత్ కుబేర, కమిటీ సభ్యులు బి.ఎర్రిస్వామి, జె. మల్లికార్జున, ఎస్.బి. శ్రీనివాసులు, బి. సూర్యనారాయణ, బి. రఘునాథ్ రెడ్డి, కె.లోకన్న గౌడ్, జె.సిద్ధ లింగయ్య స్వామి, బి. మల్లిఖార్జున, ఎం నాగేంద్రయ్య అర్చకులు జె.ఎర్రి స్వామి, నాగభూషణం స్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం పురపాలక సంఘ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### మొంత తుఫాన్ విపత్తులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాము. కమిషనర్ డి రాయణరావుజి



**మార్కాపురం అక్టోబర్ 28 శ్రీ చక్ర:** మార్కాపురం పురపాలక సంఘ పరిధిలో మొంథా తుఫాన్ పై అధికార యంత్రాంగం అప్రమత్తమైందని మొంతతుఫాన్,విపత్కరపరిస్థితులనుఎదుర్కొనేందుకుపురపాలసంఘకార్యాలయంలో **సెల్ నెం:** 1) 9966339599, 2) 8074009441, 3) 9966622515, లతో కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని,అలాగే చెరువు కట్ట, అలుగు మరియు గుండ్లకమ్మ పరివాహక ప్రాంత ప్రజలను కూడా అప్రమత్తం చేసామని, అలాగే తుఫాన్ ప్రభావిత దృష్ట్య, అందరు అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని, కమిషనర్ నారాయణరావు

# మా కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఎవరినీ ఉపేక్షించం

కార్యకర్త లే నా అండ..నా రక్షణ
అభివృద్ధి కి మేము ఎప్పుడు అడ్డు పడుము
ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైస్సార్సీపీ విజయంద ఖాయం
-మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ ను నిరసిస్తూ
మంత్రాలయంలో కోటి సంతకాల సేకరణ
-ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి







**మంత్రాలయం , అక్టోబర్ 28,(శ్రీచక్ర) :** మంత్రాలయం నియోజకవర్గం లోని వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలను ఇబ్బందులు పెడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రమైన మంత్రాలయంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వైకాపా మండలాధ్యక్షులు భీంరెడ్డి , కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి , సర్పంచ్ భీమయ్య అధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణకు నిరసిస్తూ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి ఉచితంగా మెరుగైన వైద్యం , పేద విద్యార్థులకు ఉచితంగా వైద్య విద్య ను అభ్యసించాలనే లక్ష్యంతో రెండేళ్లలో 17 మెడికల్ కాలేజ్ ను జగన్మోహన్ రెడ్డి నిర్మించారన్నారు. మా అన్న , ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ,నన్ను జగన్మోహన్ రెడ్డి సంప్రదించినప్పుడు ఆదోనిలోనే మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. పథకాలు మనవి,ప్రచారం బాబుదని , జగన్ మోహన్ రెడ్డి కి ప్రచారం తక్కువ మంచి చేయడం ఎక్కువ. చంద్రబాబు నాయుడు పని తక్కువ ప్రచారం ఎక్కువ అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైస్సార్సీపీ విజయం ఖాయమని ,జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతాడని , ఈసారి తనకు మంత్రి పదవి తప్పకుండా ఇస్తారని ,నియోజకవర్గం తో పాటు జిల్లా ను అభివృద్ధి చేసి చూపుతానన్నారు.నీ తండ్రి కి ఆ రోజుల్లో నేను, మా జగన్ మోహన్ రెడ్డి కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ ఇవ్వడంతో నే ఈ రోజు నీకు ఎమ్మెల్యే అభ్యర్థి అయ్యే అవకాశం వచ్చిందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానంటే మేము ఎప్పుడు అడ్డుపడ్డమన్నారు. మోడీ పర్యటన లో ఎక్కడ కూడా జగన్ మోహన్ రెడ్డి గురించి విమర్శించలేదు ,మోడీ కి కూడా జగన్ మోహన్ రెడ్డి మాటిస్తే తప్పదని తెలుసున్నారు. కూటమి ప్రభుత్వం లో టీడీపీ కార్యకర్తలకు తప్ప జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలకు పనుల జరగవు అన్నారు.కార్యకర్త లే నా అండ, నా రక్షణ అని ప్రజలు, నాయకులు, కార్యకర్తల ఆశీస్సులతో ఐదవ సారీ కూడా అసెంబ్లీలో అడుగు పెడతానన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా స్థానిక సమరంలో పాల్గొందామని ,గెలుపు ఓటమి సహజం అన్నారు. ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న వాళ్లని అభ్యర్థి గా ఎంచుకోవాలని నాయకులకు సూచించారు. అనంతరం మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ ను నిరసిస్తూ మంత్రాలయంలో కోటి సంతకాల సేకరణ భాగంగా తన వంతు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దశరథ రెడ్డి , అడ్వకేట్ గురుస్వామి , జనార్దన్ రెడ్డి , బొంబాయి శివ , వెంకటేష్ శెట్టి , సూగురు గోపిస్వామి , వైస్ ఎంపిపి పులకుక్క రాఘవేంద్ర , ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ , వార్డ నెంబర్ వీరారెడ్డి , మధుసూదన్ రెడ్డి ,బూదూరు , జక్కయ్య ,మండల వైసీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను
## షరతులతో కూడిన పత్తిని తుతు మంత్రంగా సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు,

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 28 (శ్రీ చక్ర):-** ఎమ్మిగనూరు పట్టణంలోని శిమూర్తి,మహాలక్ష్మి,మురారి, మాధవ (నటరాజ్), మిల్లులలో ప్రభుత్వం నిర్ణయించిన మిల్లులకు పెద్దకడుబూరు మండలం నుండి గ్రామీణ ప్రాంత రైతులు సచివాలయంలో పత్తిని అమ్ముకోవడానికి సిసిఐ ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పటికీ గాను అవి సక్సెస్ఫుల్ అని వచ్చినప్పటికీ గాను, ఎమ్మిగనూర్ పట్టణంలోని సిసిఐ ద్వారా కొనుగోలు దగ్గర వివిధ జన్నింగ్ పత్తి మిల్లింగ్ ఫ్యాక్టరీల దగ్గరకు అన్నదాతలు పత్తిని తీసుకు వెళితే అవి మా దగ్గర మీయొక్క పత్తిని కొనుగోలు చేయడానికి రిజిస్ట్రేషన్ కాలేదంటూ (ఫార్మర్ రిజిస్ట్రేషన్) అంటూ వస్తుందని సిసిఐ పత్తి కొనుగోలు అసిస్టెంట్ మేనేజర్ మహేష్ తెలిపారు. ఇలా అయితే మేము పత్తి కొనుగోలు చేయడం చాలా ఇబ్బంది అవుతుందని ఈ యొక్క ఫార్మాలిటీస్ ని గుంటూరు వ్యవసాయ శాఖ హెడ్ ఆఫీస్ నుండే తొలగించాలని తెలిపారు. ఇలా అయితే రైతులు పత్తిని ఎలా అమ్ముకోవాలని సీసీఐ మేనేజర్ మహేష్ ను “శ్రీ చక్ర ప్రతినిధి” వివరణ కోరగా అదేమీ మాకు సంబంధం లేదంటూ మా యొక్క మొబైల్ ఆన్లైన్ లో (అప్లోడ్ వావ్ డాక్యుమెంట్ అని వస్తే) మేము




కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, అలా రాకపోతే మీరు సచివాలయం దగ్గరకు వెళ్లి ఆన్లైన్లో పత్తిని సీసీ ద్వారా అమ్ముకోవడానికి రిజిస్ట్రేషన్ చేసుకుని వస్తే గాని అక్కడ సక్సెస్ఫుల్ అని వచ్చినప్పటికీ గాను ఇక్కడ వచ్చిన తర్వాత మేము చెక్ చేస్తే (ఫార్మర్ రిజిస్ట్రేషన్) అని వస్తే మేము కొనుగోలు చేయలేమని వారు కరాకండిగా తేల్చి చెప్పారు. ఇలా అయితే ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను పెద్దకడుబూరు మండలం గ్రామీణ ప్రాంతా రైతులు ఎల?

ఎలా అమ్ముకోవాలని అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పెద్దకడబూరు మండల వ్యవసాయ శాఖ అధికారి సుచరితను “శ్రీ చక్ర ప్రతినిధి” వివరణ కోరగా పెద్దకడుబూరు మండలానికే అన్నదాతలు పండించిన పత్తి పంటను సీసీఐకి పత్తిని అమ్ముకోవడానికి ఇలా ఎందుకు ఒడిదుడుకులు వస్తున్నాయని వివరణ కోరితే అది అగ్రికల్చర్ ఏడి, జెడి గారితో మాట్లాడి ప్రాబ్లం సాల్వ్ చేస్తామని వారు తెలిపారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడానికి సవాలక్ష షరతులు పెట్టి అన్నదాతలను తీవ్రంగా వేధిస్తున్నారని పలువురు రైతు కూలీ సంఘం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, అన్నదాతలు, మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో.

మెంతా తుఫాన్ తో అరటి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ.









**కోట అక్టోబర్ 28 (శ్రీచక్ర):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా. చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ సూచనల మేరకు కోట పట్టణం లోని శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ,కాలువ గట్టు ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్.అహ్మద్ ఆధ్వర్యం లో మెంతా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇబ్బంది పడుచున్న దాదాపు 400 గిరిజన కుటుంబాలకు అరటి పండ్లు, బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.అంతేకాకుండా వారికి ఏ సమస్య వచ్చినా తెలుగుదేశం పార్టీ నాయకులు అండగా అందుబాటులో ఉంటారని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు షంషుద్దీన్,దారా. సురేష్,వెంకన్నపాలెం సర్పంచ్ మధు యాదవ్,మైనారిటీ నాయకులు నౌషాద్,మహిళా నాయకురాలు పోలమ్మ,సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు మధు,రూపేష్,నీలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సురక్షిత నివాసమే ప్రభుత్వ లక్ష్యం” నురుకుర్తి వెంకటేశ్వరరావు



“మొంథా తుఫాన్ ప్రభావం పునరావస కేంద్రాలలో కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి : చప్పిడి వెంకటేశ్వరరావు






**రామచంద్రపురం,అక్టోబర్ 28( శ్రీచక్ర)** కాకినాడ రూరల్ మండలం తూరంగి, పగడాల పేట, పల్లిపేటలో గల పునరావాస కేంద్రంలో ఉన్న తుఫాన్ బాధితులను కలిసి వారి వివరాలను తెలుసుకుని అక్కడ ఏర్పాట్లను పర్యవేక్షించిన టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు గారు, రాష్ట్ర శెట్టిబలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు గారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు గారు, రాష్ట్ర శెట్టిబలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు గారు మంగళవారం తుఫాన్ షెల్టర్ల వద్ద ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. ఎమ్మార్వో కుమారి గారు ఇప్పటికే తరలించిన కుటుంబాల సంఖ్య, షెల్టర్ కేంద్రానికి చేరుకున్న ప్రజల వివరాలు, ఆహారపానీయాల సరఫరా వంటి అంశాలపై పూర్తి సమాచారం సేకరించారు. ప్రస్తుతం తుఫాన్ తీవ్రత దృష్ట్యా లోతట్టు ప్రాంతాల వారు పునరావాస కేంద్రంలో సురక్షితంగా నివసిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ, పంచాయతీ, వైద్య, విద్యుత్, పోలీసు శాఖల సమన్వయంతో త్రాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు, ఆహారం, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు సిద్ధం చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. తుఫాన్ తీవ్రత పెరిగిన సందర్భంలో మత్స్యకారులు, తీరప్రాంత ప్రజలు సురక్షితంగా తుఫాన్ షెల్టర్ల కేంద్రాలకి తరలిరావాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది అని తెలిపారు . ప్రజలను ఆపదలో ఆదుకోవడంలో నారా చంద్రబాబు నాయుడు గారు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు పర్యవేక్షణలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవు వెంకటేశ్వరరావు (వెంకన్న), మద్దు శ్రీను, రుత్తుల రవి, గరికిన పెద్దరాజు, చక్క సత్తిబాబు, చోడిపల్లి ప్రసాదు, పితాని తేజ, ఘంటసాల గోవిందరాజు (బిజెపి) జి నాగరాజు, మైలపల్లి శివ, గరగ రాము మొదలగు వారు పాల్గొన్నారు.

# మొంథా' తుఫాన్ తో అప్రమత్తంగా ఉండాలి

అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి.
మున్సిపల్ చైర్‌పర్సన్ గాధంశెట్టి .

**రామచంద్రపురం, అక్టోబర్ 28( శ్రీచక్ర)** రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో మొంథా తుఫాన్ ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి విజ్ఞప్తి చేశారు.కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాలుతో రామచంద్రపురం పట్టణ ప్రజలు శ్రేయస్సు కోసం అనేక సదుపాయాలు సమాకుర్చమని అన్నారు.ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడారు.తుఫాన్ తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని పుర ప్రజలను కోరారు.మున్సిపల్ కమిషనర్,కౌన్సిల్ సభ్యులు , మున్సిపల్ సిబ్బందితో కలిసి ప్రజలకు తక్షణ సహాయాన్ని అందించేందుకు ప్రత్యేక అత్యవసర బృందాలు సిద్ధం చేశామని తెలిపారు. అలానే తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన సిబ్బంది,వాహనాలు,యంత్రాలను కేటాయించి అత్యవసర పరిస్థితులకు సత్వర చర్యలు తీసుకునే విధంగా ఏర్పాట్లు చేసి అందుబాటులో ఉంచమన్నారు.అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు వెళ్లవద్దని, విద్యుత్ తీగలు తెగిపోతే లేదా నీటిలో పడితే వాటికి దూరంగా ఉండాలన్నారు. కరెంట్ తీగలు కనబడిన వెంటనే మున్సిపల్ లేదా విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. చెట్లు,విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్స్ లేదా టిన్ షీట్లు ఉన్న ప్రదేశాల వద్ద ఉండకూడదని హెచ్చరించారు.ప్రజలు అందరూ మున్సిపల్,పోలీసు,రెవెన్యూ శాఖల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.మరి ముఖ్యంగా టార్చ్ లైట్లు,డ్రై ఫుడ్, తాగునీరు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జలప్రవాహం ఉన్న రహదారుల్లో నడవడం లేదా వాహనాలు నడపడం చేయరాధన్నారు. వృద్ధులు,చిన్నపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రజల భద్రతే మా



ప్రాధాన్యం అని తెలియజేస్తూ,తుఫాన్ పరిస్థితుల్లో ఎవరికీ ఇబ్బంది కలగకుండా మున్సిపాలిటీ సిబ్బంది 24 గంటలపాటు విధుల్లో ఉంటారని,అధికారులు ఇచ్చే సూచనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని,ఎటువంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని కోరారు.మనం అందరం కలిసి ఈ పరిస్థితిని సురక్షితంగా తుఫాన్ సమస్య ప్రభావం ఎదుర్కొందాం అని పిలుపునిచ్చారు. ముఖ్యంగా తుఫాన్ తీరం దాటిన వెంటనే యువత అందరూ మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో కుల,మత,రాజకీయ పార్టీలుకు అతీతంగా ముందుకు వచ్చి వాలంటీర్ల్ గా సహాయసాకారాలు అందించాలని చైర్మన్ శ్రీదేవి కోరారు.

# మహిళలను కుటుంబ సభ్యులకు అప్పగింత

కుటుంబ కలహాలతో ఇద్దరి పిల్లలతో ఆత్మహత్యాయత్నం




**మంత్రాలయం ,అక్టోబర్ 28, (శ్రీచక్ర :** కుటుంబ కలహాలతో ఆత్మహత్యనికి ప్రయత్నించిన మహిళను కుటుంబ సభ్యులకు మంత్రాలయం పోలీసులు మంగళవారం అప్పజెప్పారు . ఎస్సై శివాంజులు తెలిపిన వివరాల మేరకు ,కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన సౌమ్య తన భర్త శివానందతో గొడవ పడి పిల్లలు తీసుకొని బెంగళూరు నుండి ట్రైన్ ద్వారా తెల్లవారుజామున మంత్రాలయం కు వచ్చిందన్నారు.తుంగభద్ర నది దగ్గర ఇద్దరు పిల్లలను పెట్టుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. బిడిది పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మంత్రాలయం ఎస్ఐ శివాంజుల్ నాకు ఫోన్ చేయగా వెంటనే నేను ఆమె వివరములను వాట్సప్ ద్వారా తెలుసుకొని మా సిబ్బంది అయినా రామకృష్ణ, నాగరాజు ను నది దగ్గర గాలింపు చేయాలని , చెప్పడం జరిగిందన్నారు. తుంగభద్ర నది పరిసర ప్రాంతంలో వారు గాలింపు చేపట్టిగ ఎట్టకేలకు చనిపోవాలని నిర్ణయించుకున్న తల్లిని, పిల్లలను గుర్తించి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. వెంటనే నేను బిడిది ఇన్స్పెక్టర్ మరియు ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందిచడం జరిగిందని , ఆమె కోసం అన్నలు సనత్ కుమార్, సచిన్, రాహుల్ కు వారిని అప్పగించడం జరిగిందన్నారు.

# బురదలో కూరుకుపోయిన ఆర్టీసీ బస్సు



**కోట అక్టోబర్ 28 (శ్రీ చక్ర) :** కోట మండలం కోట క్రాస్ రోడ్డు సమీపంలో చల్ల కాలవ బ్రిడ్జి మార్గంలో ప్రమాదం చోటుచేసుకుంది. పాటనుండి ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయిన ఆర్టీసీ బస్సు ప్రక్కకు దిగి బురదలో కూరుకుపోయి వాలిపోయింది. అయితే ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలు తప్ప ఎలాంటి ప్రాణహాని కలగలేదు. సమాచారం అందుకున్న పోలీసులు స్థానికులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని కోట ప్రభుత్వాసు ఆసుపత్రికి తరలించారు.అదృష్టవశాత్తు ప్రయాణికులుకు పెద్ద ప్రమాదం తప్పింది.ఇటీవలన ఆర్ అండ్ బి రోడ్డుకు ప్రక్కనే కేబుల్ వైర్లు కోసం గుంతలు త్రవ్వి పూడ్చడం జరిగింది.దీని వల్లనే ఆర్టీసీ బస్సు చక్రం పక్కకి తొలగిందని స్థానికులు అంటున్నారు.

# ప్రజలను అప్రమత్తం చేస్తున్న కోట తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు..,



**కోట అక్టోబర్ 28 (శ్రీచక్ర) :** మెంతా తుఫాన్ తో కోట మండలంలోని ఇబ్బందికరంగా ఉండే పలు గ్రామాల్లో స్థానిక తాహాసిల్దార్ కటారి జయ జయ రావు విస్తృతంగా పర్యటిస్తున్నారు.ఈ సందర్భంగా కొత్తపట్నం పంచాయతీ పరిధిలో ఉన్న గోవిందపల్లి పాలెం గ్రామ పెద్ద కాపులతో పలు విషయాలను చర్చించడం జరిగింది.అదేవిధంగా పంచాయితీలో ఎలాంటి విపత్తులు లేవని గ్రామస్తులు కోట తాహాసిల్దార్ తో తెలియజేశారు. గోడలే పంచాయతీ పరిధిలో ఉన్న గూడలి స్వర్ణముఖి బ్రిడ్జి వద్ద వీటి పారుదల యొక్క స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించారు. అంతేకాకుండా విపత్కర పరిస్థితుల్లో సురక్షితంగా ప్రజలను ఉంచడానికి పలు పునరావస కేంద్రాలను తనిఖీ చేశారు.అదే విధంగా పలుచోట్ల స్థానిక సంబంధిత అధికారులతో కలిసి తాహాసిల్దార్ కటారి.జే జే రావు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ కే జై జై రావు ఆర్ఐ ప్రసాద్,మండల సర్వేయర్ గోపిరెడ్డి,విఆర్ఓ కృష్ణ, సుబ్రహ్మణ్యం,ఎస్సై పవన్ కుమార్,పోలీసు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలు పరిశీలన.

బిజెపి నేత వీరబాబుతో కలిసి సందర్శన.




**కాజులూరు,అక్టోబర్ 28( శ్రీచక్ర)** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు కాజులూరు, తాళ్ళరేవు ఐ పోలవరం మండలాల్లో మొంథా తుఫాన్, పునరావాస కేంద్రాలను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాదివీరబాబు సందర్శించి అక్కడ ఏర్పాట్లును పరిశీలించారు.అలాగే తుఫాన్ ప్రభావంపై పునరావాస కేంద్రాలలో ఉన్న వారందరికీ పలు సూచనలు , సలహాలు ఇచ్చి ధైర్యం కలిగించారు.ఈయనవెంట జిల్లా కార్యవర్గ సభ్యులు రాయపురెడ్డి భైరవమూర్తి మండల నాయకులు సుంకర రామకృష్ణ పడాల నాని సందర్శించిన వారిలో ఉన్నారు.





# వాణిజ్య దుకాణాలు మూసివేయాలి.



రామచంద్రపురం ఆర్డీవో అఖిల.

**రామచంద్రపురం, అక్టోబర్ 28 (శ్రీచక్ర)** మొంథా తుఫాన్ ప్రభావం రీత్యా అన్ని వాణిజ్య దుకాణాలు మూసివేయాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.(అత్యవసర వైద్య దుకాణాలు తప్ప) ఈమేరకు ఆమే ఒక ప్రకటన ద్వారా పలు హెచ్చరికలు జారీ చేశారు .డివిజనల్ లెవెల్ కంట్రోల్ రూమ్ ను ఈసందర్భంగా ఆమే ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామ స్థాయి నుండి వస్తున్న ఫోన్ కాల్స్ పై తక్షణం స్పందించాలని సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మద్యం దుకాణాలను కూడా మూసివేయాలని పేర్కొన్నారు ఆర్టీసీ బస్సులు రద్దు చేయడం జరిగిందని పేర్కొన్నారు ద్విచక్ర వాహనాలు ,ఆటోలు తో సహా అన్ని రకాల వాహనాలను నిలిపి వేయాలని సూచించారు. రోడ్లపై పడిన చెట్లను లేదా విద్యుత్ స్థంబాల తొలగింపు కొరకు మాత్రమే ప్రభుత్వ అధికారులు రోడ్లపై ఉండాలని పేర్కొన్నారు. పునరావాస కేంద్రాలలో ఉన్నవారు రాబోవు 24 గంటల పటు బయటకు రాకుండా పునరావాస కేంద్రాలలోనే ఉండాలని.గాలి తీవ్రత ఎక్కువ అగుచున్నందున ప్రజలందరూ తమ తమ పక్కా ఇళ్ళు సురక్షిత ప్రాంతాలలో మాత్రమే ఉండాలని ఆర్డీవో దేవరకొండ అఖిల అత్యవసర సందేశాన్ని ప్రకటనలో పేర్కొన్నారు.

# ధైర్యం గా ఉండండి కూటమి ప్రభుత్వం అండగా ఉంది

డాక్టర్ .చప్పిడి, నులుకుర్తి .





**రామచంద్రపురం అక్టోబర్ 28( శ్రీచక్ర)** ధైర్యంగా జాగ్రత్త గా ఉండండి అధికారులు, మేము అందరం మీకు తోడుగా ఉంటాం ఎటువంటి విపరీత పరిస్థితులు వచ్చిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులు ,నాయకులు, కార్యకర్తలు అందరికి ఆదేశాలు ఇచ్చారని రాష్ట్ర శెట్టి బలిజవెల్ఫేర్ , డెవలప్మెంట్ డైరెక్టర్ డా చప్పిడి వెంకటేశ్వర రావు మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు లో మాత్రమే ఉండాలి అని భోజనం టిఫిన్ అన్ని ఏర్పాటు లు చేయటం జరిగింది అని మన ఎమ్మెల్యే నానాజీ గారు రోజంతా సందర్శన లో ఉంటున్నారాని తెలియచేసారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి ఒకటో తారీఖున ఇవ్వాల్సిన బియ్యాన్ని ఈరోజు పంపిణీ చేయడం జరిగింది ఉప్పలంక గ్రామంలో ఇంటింటికి తిరిగి పునరావాస కేంద్రాన్ని డిఎస్ఓ సత్యనారాయ ఎఎస్ఓ ప్రసన్న లక్ష్మి ఎమ్మార్వో దుర్గా ప్రసాద్ తదితరులుతో కలసి సందర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కరప సీనియర్ నాయకులు దేవ్ వెంకన్న, పర్లేదు సంఘాన్ని బాలసుబ్రమణ్యం గేదెల సత్తిబాబు బొమ్మిడి తాతారావు సంగాడి శ్రీను గేదెల కరుణకుమార్ మల్లాడి రాంబాబు పందాడ దుర్గారావు బొమ్మిడి వీరబాబు రేకడి వీరబాబు పెద్దాడ ప్రసాద్ కొల్లా పర్లేదు సంఘాన్ని బాలసుబ్రమణ్యం గేదెల సత్తిబాబు బొమ్మిడి తాతారావు సంగాడి శ్రీను గేదెల కరుణకుమార్ మల్లాడి రాంబాబు పంతాడ దుర్గారావు బొమ్మిడి వీరబాబు రేకడి వీరబాబు పంతాడిప్రసాద్ కొల్లా ప్రసాద్ పెన్నుపోతుల శివ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు ప్రసాద్ పెన్నుపోతుల శివ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఐఐటీ ముంబై, కళాశాలల విద్య ఒప్పందం పొడిగింపు




రాష్ట్ర కళాశాలల విద్య, ఐఐటీ ముంబై స్పోకెన్ ట్యుటోరియల్ ప్రాజెక్టు మధ్య ఉన్న అవగాహన ఒప్పందాన్ని మరో ఏడాది పొడిగించారు. గత మూడేండ్ల నుంచి కొనసాగిన ఒప్పందం ఈ ఏడాదితో ముగిసింది. ఈ నేపథ్యంలో శనివారం రాష్ట్ర సచివాలయంలోని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ ఆకాంక్ష సాయిని, ఐఐటీ ముంబై ట్యుటోరియల్ ప్రాజెక్టు నేషనల్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఈ ఒప్పందం కుదిరింది.గత మూడేండ్ల నుంచి కొనసాగిన ఒప్పందం ప్రకారం డిగ్రీ కాలేజీలలో విద్యార్థులకు ఐటీ నైపుణ్యాలు, కంప్యూటర్ సంబంధిత సాంకేతిక అం శాలలో యానిమేషన్‌లో శిక్షణ ఇప్పించారు. 50 ప్రభుత్వ కళాశాలలో 50 వేల మందికిపైగా విద్యార్థులను శిక్షణ పూర్తిచేసుకోగా, వీరికి సర్టిఫికెట్లు కూడా ప్రదానం చేశారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమం లో ఐఐటీ ముంబై స్పోకెన్ ట్యుటోరియల్ ప్రాజెక్టు నేషనల్ కోఆర్డినేటర్ జీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ఓ సబ్ స్క్రైబర్లకు భారీ రిలీఫ్.. ఇక క్లయిమ్ ఫైలింగ్ ఈజీ..!




ఈపీఎఫ్ఓలో సబ్‌స్క్రైబర్లకు భారీ రిలీఫ్ లభించనున్నది. ఈపీఎఫ్ఓ సబ్‌స్క్రైబర్లు అనారోగ్యం, పిల్లల ఉన్నత విద్య అవసరాలు, ఇతర ఎమర్జెన్సీ అవసరాల కోసం తమ ఈపీఎఫ్ ఖాతాల నుంచి నగదు విత్ డ్రా కోసం క్లయిమ్‌లు దాఖలు చేస్తుంటారు. అలా క్లయిమ్ దరఖాస్తు చేస్తున్నప్పుడు చెక్ లీఫ్, అటెస్టెడ్ బ్యాంక్ పాస్ బుక్ ఫోటోలు అప్ లోడ్ చేయాల్సి వచ్చేది. ఇక నుంచి అలా బ్యాంక్ చెక్ లీఫ్, అటెస్టెడ్ బ్యాంక్ పాస్ బుక్ ఫోటోలు అప్ లోడ్ నిబంధనను సడలించినట్లు ఈపీఎఫ్ఓ తెలిపింది.అలా ఆన్‌లైన్‌లో తమ ఖాతాదారులు దాఖలు చేసే క్లయిమ్స్ పరిష్కారం వేగవంతం చేయడానికి ఈ సడలింపు ఉపకరిస్తుంది. తన సబ్ స్క్రైబర్ల సొంత ఖాతా గల బ్యాంక్, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్పీసీఐ) ద్వారా వారి కేవైసీ వివరాలను ఈపీఎఫ్ఓ నేరుగా చెక్ చేస్తుంది. డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ (డీఎస్సీ) వినియోగం ద్వారా ఈపీఎఫ్ఓ సబ్ స్క్రైబర్ల బ్యాంకు ఖాతాలను వారు పని చేస్తున్న సంస్థలు ధృవీకరిస్తాయి. అలాగే సబ్ స్క్రైబర్లు సమర్పించే ఆధార్ నంబర్‌ను భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) ధృవీకరిస్తుంది.

# ఇప్పటివరకు చూడని బర్డ్ ఫ్లూతో వ్యక్తి మృతి

## డబ్ల్యూహెచ్ఓ




అనే బర్డ్ ఫ్లూ వల్ల మెక్సికోలో ఒక వ్యక్తి మరణించాడని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) తెలిపింది. ఇప్పటి వరకు మానవునిలో ఈ లక్షణాలు చూడలేదని పేర్కొంది.మెక్సికోలోని పౌల్ట్రీలో ఉన్నట్లు గుర్తించామని, అయితే అది మనిషికి ఎలా సోకిందో స్పష్టంగా తెలియదని పేర్కొంది. బర్డ్ ఫ్లూలో అనేక రకాలు ఉన్నాయి. యుఎస్ లోని పాడి ఆవు మందలకు సోకిన ముగ్గురు వ్యవసాయ కార్మికులకు సోకడంతో వారిలో స్వల్ప లక్షణాలు గుర్తించాము. అనేది అలాంటిది కాదని పేర్కొంది. మెక్సికో నగరంలో ఆసుపత్రిలో చేరిన 59 ఏళ్ల వ్యక్తి జ్వరం, శ్వాస ఆడకపోవడం, విరేచనాలు, వికారం వంటి వాటితో బాధపడుతూ ఏప్రిల్ 24న మరణించాడని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. మెక్సికో ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మరణంపై స్పందిస్తూ వ్యక్తి నుండి వ్యక్తికి బర్డ్ ఫ్లూ వ్యాపించినట్లు ఎటువంటి ఆధారాలు లేవని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. మెక్సికోలోని మరణించిన వ్యక్తితో పరిచయం ఉన్న వ్యక్తులను పరీక్షించినప్పటికీ ఇప్పటివరకు మానవ కేసులు కనుగొనబడలేదని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది.


# అంతరిక్షంలో వెయ్యి రోజులు.. రష్యా వ్యోమగామి ఒలెగ్ రికార్డు



అంతరిక్షంలో వెయ్యి రోజుల పాటు గడిపి ఓ రష్యా వ్యోమగామి రికార్డు సృష్టించారు. ఒలెగ్ కొనొనెన్కో(59) 2008 నుంచి ఐదుసార్లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రయాణించారు. మంగళవారం నాటికి ఆయన వెయ్యి రోజుల పాటు అంతరిక్షంలోనే నివసించారు. దీంతో ప్రపంచంలోనే ఎక్కువ రోజులు అంతరిక్షంలో ఉన్న వ్యోమగామిగా ఒలెగ్ రికార్డు సృష్టించారని రష్యా అంతరిక్ష సంస్థ రోస్కాస్మోస్ బుధవారం ప్రకటించింది.2024 సెప్టెంబర్ 23 వరకు ఆయన అంతరిక్షంలోనే ఉండనున్నారు. అప్పటికి 1,110 రోజులు అంతరిక్షంలో ఉన్నట్టు అవుతుంది. కాగా, ఒలెగ్ తర్వాత 878 రోజుల 11 గంటల 29 నిమిషాల 48 సెకన్ల పాటు అంతరిక్షంలో ఉన్న రికార్డును రష్యాకే చెందిన గెన్నడీ పడల్కా 2015లో సృష్టించారు.

# కొరియన్ ద్వీపకల్పంపై బి-1బి బాంబర్ చక్కర్లు

## ఏడేళ్ల తర్వాత రంగంలోకి దించిన అమెరికా



సియోల్: ఆయుధ పరీక్షలతో దూకుడు ప్రదర్శిస్తున్న ఉత్తర కొరియాకు హెచ్చరికగా అమెరికా తన బి-1బి బాంబర్‌ను రంగంలోకి దించింది.బుధవారం కొరియన్ ద్వీపకల్పంపై ఇది గగనవిహారం చేసింది. దక్షిణ కొరియాతో కలిసి బాంబింగ్ విన్యాసాలను నిర్వహించింది. ఏడేళ్లలో ఈ బాంబర్ ఈ ప్రాంతంలో గగనవిహారం చేయడం ఇదే మొదటిసారి. ఈ విన్యాసాల్లో అమెరికా, దక్షిణ కొరియాలకు చెందిన అనేక యుద్ధ విమానాలు పాల్గొన్నాయి.వీటిలో బి-1బి బాంబర్.. జాయింట్ డైరెక్ట్ అటాక్ మ్యునిషన్ (జ్యేడామ్) అనే బాంబులను జారవిడిచింది. చివరిసారిగా ఈ బాంబరు 2017లో కొరియా ద్వీపకల్పంపై గగనవిహారం చేసింది. జేడ్యామ్ అనేది ఒక మార్గనిర్దేశక వ్యవస్థ. ఇది సంప్రదాయ అన్‌గైడెడ్ బాంబులను మరింత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించగల జీపీఎస్ గైడెడ్ ఆయుధాలుగా మారుస్తుంది. అమెరికాకు చెందిన యుద్ధ విమానాలు, బాంబర్లు, డ్రోన్లు ఈ జేడ్యామ్‌లను ప్రయోగించగలవు. రష్యా దాడులను ఎదుర్కోవడానికి వీటిని ఉక్రెయిన్‌కు సరఫరా చేస్తోంది.

# ఎట్టకేలకు నింగిలోకి బోయింగ్ వ్యోమనౌక




మూడోసారి రోదసిలోకి పయనమైన సునీతా విలియ మ్స్‌సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌కేప్ కెనావెరాల్: ఏళ్ల తరబడి జాప్యం తర్వాత బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ వ్యోమనౌక బుధవారం నింగిలోకి పయనమైంది.ఇందులో భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్‌లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు బయల్దేరారు. వీరు గురువారం ఈ కేంద్రాన్ని చేరుకుంటారు. అక్కడే వారం బస చేస్తారు. తిరిగి స్టార్‌లైనర్‌లో భూమికి తిరిగొస్తారు.ఈ వ్యోమనౌకకు ఇది తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర. దీన్ని గత నెల మొదటి వారంలో రోదసిలోకి ప్రయోగించేందుకు తొలిసారిగా సన్నాహాలు జరిగాయి. అయితే రాకెట్‌లో సమస్యలు రావడంతో చివరి నిమిషంలో ప్రయోగాన్ని నిలిపివేయాల్సి వచ్చింది. గతవారం మరోసారి స్టార్‌లైనర్ ప్రయోగానికి ప్రయత్నించగా..సాంకేతిక ఇబ్బందులతో ఆపేయాల్సి వచ్చింది. మూడో ప్రయత్నంలో బుధవారం ఈ వ్యోమనౌక నింగిలోకి బయల్దేరింది. ఈ యాత్ర విజయవంతమైతే.. ఐఎస్ఎస్‌కు వ్యోమగాములను పంపడానికి మరో వ్యోమనౌక అమెరికాకు అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం స్పేస్‌ఎక్స్ సంస్థ సేవలే ఆధారమవుతున్నాయి. సునీతా విలియమ్స్‌కు ఇది మూడో అంతరిక్ష యాత్ర.

# ఇళ్ళ నుండి బయటకు రాకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి.

## ఆర్డీవో దేవరకొండ అఖిల.



**రామచంద్రపురం, అక్టోబర్ 28 (శ్రీచక్ర)** ప్రకృతి వైపరీత్యాలు మొంథా తుఫాను ప్రభావంతో రామచంద్రపురం డివిజన్ లో భారీ వర్షాలు,తుఫాను కారణంగా కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మంగళవారం రాత్రి అమలాపురం పరిసర ప్రాంతాల్లో తీరం దాటే అవకాశం ఉన్నందున ఎవరూ బయిటకు రాకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల సూచించారు.ఈమేరకు ఆమే మాట్లాడుతూ తుఫాను తీరం దాటే సమయంలో గంటకు సుమారు 80 నుండి 100 కిలోమీటర్ల వేగంతో వర్షం తో కూడిన ఈదుర గాలులు వీచే అవకాశం కలదని తెలిపారు. కావున ప్రజలు 6.00 గం ల తరువాత ఇండ్ల నుండి బయటకు రాకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండవల్సిందిగా తెలియజేశారు. తుఫాను నేపధ్యంలో సాయంత్రం 6.00 నుండి ఉదయం 6.00 గం. ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని కావున ప్రజలు ఇండ్లలో కొవ్వొత్తులు , ఇతర ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసుకొవాలని సూచించారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని అన్నీ మండలమలలో 142 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో శిధిలావస్థలో ఉన్న గృహములలో గాని, తాటాకు ఇళ్ళలో గాని సురక్షితం కానీ ప్రదేశములలో నివసించువారు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి పంచాయితీ సెక్రటరీ లను సంప్రదించి స్థానికంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను వినియోగించుకొవాలని సూచించారు . తుఫాను సంబంధిత సహాయ సమాచారం నిమిత్తం ఇరవైనాలుగు గంటలూ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడమైనదని రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ కార్యాలయము నందు కంట్రోల్ రూమ్ ఫోను నెంబరు (08857%-% 245166)ను ఉపయోగించుకోవాలని ఆర్డీవో అఖిల సూచించారు.

# పొంగి ఫోర్లు తున్న అండ్రంగి మేజర్ డ్రైన్ - రాకపోకలు బంద్.








గొల్లపాలెంలో తిరుమల పంక్షన్ హాల్ గ్లాసులు గాలికి ధ్వంసం.

ఈదురు గాలుకి పలుచోట్ల కూలిన వృక్షాలు .

విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో అంధకారంలో గ్రామాలు.

**కాజులూరు, అక్టోబర్ 28( శ్రీచక్ర)** మొంథా తుఫాన్ ప్రభావం కాజులూరు మండల ప్రజలు మండల పరిధిలో అన్నిచోట్లా చూడాల్సిన పరిస్థితి నెలకొంది.ముఖ్యంగా ప్రాణ నష్టం లేకపోయినా ఆర్థిక నష్టం పలుచోట్ల కలిగింది.మండల కేంద్రమైన కాజులూరు ఆత్రేయ గోదావరి సమీపంలో గల అంద్రంగి మేజర్ డ్రైన్ పై వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కల్వర్టు పై వరద నీరు వడిగా వెళ్లడంతో దుగ్గదూరు- కాజులూరు మధ్య గల బ్రిడ్జి వద్ద ప్రమాదం పొంచి ఉందని గ్రహించిన రాకపోకలు బంద్ చేశారు.విషయాన్ని సైతం గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్ ప్రజలకు తెలియజేసారు . దీంతో కాజులూరు - దుగ్గుదుర్రు మధ్యన అంద్రగి బ్రిడ్జి ప్రమాద పరిస్థితుల్లో ఉండడంతో ఈ రహదారి మార్గాన్ని నిలిపివేశారు. దుగ్గుదూరు కుయ్యేరు నుంచి కాజులూరు వెళ్లవలసిన గ్రామ ప్రజలు, అలాగే కాజులూరు నుంచి దుగ్గదూరు గ్రామానికి వెళ్ళవలసినటువంటి ప్రజలు మరో మార్గాన వెళ్లాలని గొల్లపాలెం పోలీసులు సూచించారు. తాత్కాలికంగా వేసినటువంటి కల్వర్టు పూర్తిగా మునిగిపోవడంతో వాహనదారులకు ప్రయాణికులకు ప్రమాదం ఉందని , ఆ మార్గాన స్థానిక గ్రామస్తులు ఎవరు వెళ్లరాదంటూ గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ హెచ్చరించారు. గాలులు విపరీతంగా వేయడంతో చెట్ల కొమ్మలు ఆకులు , రేకులు పడుతున్న కారణంగా ప్రయాణికులు ఏ ఒక్కరూ కూడా అత్యవసరమైతేనే గాని రోడ్లపై రాకూడదంటూ స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారులు ఆంక్షలు విధించారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఇళ్ల వద్దనే సురక్షంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే గొల్లపాలెం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఒక భారీ చెట్టు ఈదురు గాలులకు ఇరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. గొల్లపాలెం గ్రామపంచాయతీ, సచివాలయ సిబ్బంది ఆ చెట్టును తొలగించేందుకు స్థానిక వీఆర్వో శ్రావణి, కార్యదర్శి భాగ్య చెట్టు కొమ్మలు తొలగించి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చేసారు.అలాగే మండల పరిధిలో పలుచోట్ల వృక్షాలు





కూలిపోయాయి . విషయం తెలిసిన వెంటనే ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఎప్పటి కప్పుడు చెట్లు తోలగించారు. అదేవిధంగా తుఫాన్ ప్రభావంతో వీచీన ఈదురుగాలులుకి ఇటివల గొల్లపాలెం గ్రామంలో కాకినాడ - కోటిపల్లి రహదారిని ఆనుకుని భారీ బడ్జెట్తో నిర్మించిన తిరుమల ఫంక్షన్ హాల్ మూడవ ఫ్లోర్ నుంచి ఖరీదైన గ్లాస్ సెట్టింగ్ మొత్తం ఈదురులులకు పగిలి రోడ్డుపైకి వచ్చాయి. అలాగే పలుచోట్ల రేకులు ఎగిరి భారీ శబ్దంతో పడ్డాయి. కాజులూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ జి ఆర్ ఠాగూర్, ఎంపీడీవో జే రాంబాబులు ప్రజలంతా అప్రమత్తంగా ఉండి సచివాలయ రెవిన్యూ సిబ్బందికి సహకరించాలని ఈసందర్భంగా ప్రజలకు సూచించారు ఏది ఏమైనా మంగళవారం సాయంత్రం నుండి మొంథా తుఫాన్ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటాదన్న సమాచారతో ప్రజలు సురక్షిత ప్రాంతాల్లోనే అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. మీ కాలేయానికి ప్రమాదం పొంచి ఉన్నట్లే !



కాలేయం.. శరీరంలో అతి కీలకమైన అవయవం. ఇది అతిపెద్ద గ్రంథి. ఒక్క కాలేయమే దాదాపు అయిదొందల విధులు నిర్వర్తిస్తుంది. చర్మం తరువాత ఒక్క కాలేయానికే పునరుత్పత్తి సామర్థ్యంఉంది. దాదాపు డెబ్బయి అయిదు శాతం దెబ్బతిన్నా కూడా.. తక్కిన పావు భాగంతోనే కాలేయం తన విధులను నిర్వహించగలదు. అంతేకాదు, ఆరోగ్యకరమైన జీవనశైలితో శిథిలమైన భాగాన్ని తిరిగి అభివృద్ధి చేసుకోగల అసాధారణ శక్తి కాలేయానికి ఉంది. మనిషి మరణించే వరకూ ఆ పునరుత్పాదక శక్తి కొనసాగుతుంది. అంటే కాలేయం తనకు నష్టం కలిగిస్తున్న అలవాట్లు, వ్యాధులను గుర్తించి.. ఆ లోపాల్ని సరిదిద్దుకోవడానికి మనిషికి అవకాశం ఇస్తుందన్నమాట. అయితే కాలేయ కణాలు మొత్తం దెబ్బతిన్నప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా చేజారుతుంది. కాలేయానికి ఉన్న ప్రత్యేక శక్తి కూడా పనికి రాకుండా పోతుంది.మద్యపాన వ్యసనం, హెపటైటిస్-బి, సి వైరస్ ఇన్ఫెక్షన్ల వల్ల ఎక్కువమందికి కాలేయ వ్యాధులు దాపురిస్తున్నాయి. ఆ రుగ్మతకు సంకేతంగా మొదట కామెర్ల వ్యాధి సోకుతుంది. దాన్ని

**తొలిదశలోనే జి**

గుర్తించి వెంటనే చికిత్స చేయించుకోవాలి. లేదంటే, అది కాస్త ముదిరి కాలేయం పనితీరు తీవ్రంగా దెబ్బతింటుంది. వీటిలో హెపటైటిస్- ఎ, ఇ వైరస్‌ల వల్ల వచ్చే కామెర్లు మరీ ప్రమాదకరం. హఠాత్తుగా మరణం ముంచుకొస్తుంది. కలుషితమైన నీళ్లు, ఆహారం నుంచి హెపటైటిస్-ఎ, ఇ వైరస్‌లు శరీరంలో ప్రవేశిస్తాయి. దీర్ఘకాలంపాటు మితిమీరిన మద్యపానం అలవాటు.. కాలేయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. దీంతో, లివర్ సిరోసిస్ వ్యాధి వస్తుంది.ఊబకాయం కూడా కాలేయ వ్యాధులకు కారణం అవుతున్నది. ఫ్యాట్ సిరోసిస్ లేదా నాన్ ఆల్కహాలిక్ స్టియటోహెపటైటిస్ ఏర్పడుతుంది. ప్రస్తుతం కాలేయ సమస్యలతో వస్తున్న వారిలో దాదాపు సగం మందిలో ఈ ఫ్యాట్ సిరోసిస్ వ్యాధే కనిపిస్తున్నది. ఫ్యాట్ సిరోసిస్ బి, సి దశ ప్రారంభంలో కాలేయ కణాలు చాలావరకు పనిచేయలేని స్థితికి చేరుకుంటాయి. ఇక పిల్లల్లో కనిపించే కాలేయ వ్యాధులు చాలావరకు పుట్టుకతో వస్తున్నవే. శరీరధర్మాలకు సంబంధించినవే. విల్సన్ డిసీజ్, బైల్ డక్ట్స్ లేకపోవటం, కురుపులు వంటి సమస్యలు కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ సమస్యలు ఉన్న పిల్లల కాలేయం భవిష్యత్తులో పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకుంటుంది.కాలేయం దెబ్బతినటం ఓ ప్రమాద సంకేతం. ముందుగానే గుర్తించగలిగితే క్యాన్సర్ సహా వివిధ కాలేయ వ్యాధులను ఔషధాలతో నయం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే మాత్రం పరిస్థితి చేజారిపోతుంది. కాలేయ వ్యాధులు సోకినా కూడా.. ఆ లక్షణాలు బయటపడటానికి పది నుంచి ఇరవై సంవత్సరాల సమయం పడుతుంది. ఈ సుదీర్ఘ కాలంలో కాలేయ కణాలు క్రమంగా మృతిచెందుతూ వస్తాయి. దీంతో 'లివర్ స్కార్' ఏర్పడుతుంటుంది. ఇది కాలేయాన్ని పూర్తిగా కప్పేసేటప్పటికి రోగలక్షణాలు స్పష్టంగా బయటపడతాయి. అప్పటికే వ్యాధి ముదిరిపోయి ఉంటుంది. ఈ పరిస్థితికి చేరేలోగా కాలేయానికి కష్టాలు మొదలైపోతాయి. ఆ సంకేతాలూ కనిపిస్తాయి. కళ్లు పచ్చబడతాయి. దురద బాధపెడుతుంది. ఆకలి మందగిస్తుంది. నీరసంగా ఉంటుంది. ఎప్పుడూ నిద్రమత్తే. కడుపులో వికారంగా అనిపిస్తుంది. ఏకాగ్రత కుదరదు. జ్ఞాపకశక్తి మందగిస్తుంది. చివరికి కోమాలోకి జారిపోతారు.కాలేయ క్యాన్సర్ అంటే ఇదివరకు డాక్టర్లలో కూడా దాదాపు 90 శాతం మందికి మరణమే అనే భావన ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. అత్యాధునిక సర్జరీతో క్యాన్సర్ కణుతులను పూర్తిగా తొలగించటం సాధ్యమవుతున్నది. కణితి 3-5 సెంటీమీటర్లు ఉంటే ఆర్ఎఫ్ఏ, టీఏసీఈ వంటి సర్జరీయేతర చికిత్స చేస్తారు. వీరిలో 90 శాతం మంది కోలుకుంటారు. అయితే వీరికి రెండు మూడేండ్లలో మళ్లీ కాన్సర్ వచ్చే ముప్పు ఉంటుంది. అందువల్ల క్రమం తప్పకుండా డాక్టర్‌కు చూపించుకుంటూ ఉండాలి. అవసరమైతే ఆ చికిత్సలను కొనసాగించి క్యాన్సర్ కణుతులను అదుపుచేస్తారు. 'బి' నుంచి తరువాతి స్థాయికి మారుతున్న స్థితిలో వచ్చినవారికి, 'సి' చైల్డ్ స్థాయి పూర్తిగా ముదరని దశలో వచ్చిన వారికి కాలేయ మార్పిడి చేయడం ద్వారా ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చు. ఇలాంటి కేసులలో తొంభై అయిదు శాతం వరకు కాలేయ మార్పిడి సర్జరీలు విజయవంతం అవుతున్నాయి. ఇటీవలి కాలంలో కాలేయ వ్యాధుల చికిత్స ఆధునికతను సంతరించుకుంది. వ్యాధి నిర్ధారణ పరీక్షలు,



శక్తిమంతమైన మందులు, కచ్చితమైన శస్త్రచికిత్సలు, కాలేయ మార్పిడి సర్జరీలు ఎక్కువ శాతం విజయవంతం అవుతుండటం కాలేయ వ్యాధిగ్రస్తులకు ఉపశమనం కలిగిస్తున్నాయి.వివిధ కారణాలతో కాలేయం పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకున్నప్పుడు రోగి ప్రాణాలను కాపాడేందుకు కాలేయ మార్పిడి ఒక్కటే మార్గాంతరం. పాడైన కాలేయాన్ని తీసేసి.. ఆ స్థానంలో ఆరోగ్యకరమైన కాలేయాన్ని అమర్చటానికి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ చేస్తారు. దీనిలో దాత నుంచి మొత్తం కాలేయాన్ని కానీ లేదా కొంతభాగాన్ని కానీ సేకరించి అమరుస్తారు. చాలా సందర్భాల్లో అవయవదానానికి అంగీకరించిన వ్యక్తి మృతిచెందిన వెంటనే సేకరించిన కాలేయంతోనే మార్పిడి చేస్తుంటారు. కొన్ని సందర్భాల్లో రక్తం గ్రూపు కలిసిన కుటుంబసభ్యులు, బంధువులు తమ కాలేయంలో నాలుగో వంతు భాగాన్ని దానం చేస్తున్నారు. ఈ విధంగా కాలేయంలో కొంతభాగాన్ని తెంచుకున్నప్పటికీ దాతలు మిగిలిన భాగంతో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలుగుతారు. కోల్పోయిన భాగం కొద్ది వారాల్లోనే పూర్వపు పరిమాణానికి పెరుగుతుంది. అదే సమయంలో స్వీకర్తలో కూడా కాలేయం పూర్తిస్థాయికి ఎదుగుతుంది.మార్పిడి రెండు రకాలుఅయితేమద్యపానం, డ్రగ్స్‌కు అవాటుపడిన, ఇన్ఫెక్షన్స్, గుండె ఊపిరితిత్తులు-నాడీ సంబంధిత వ్యాధులు ఉన్నవాళ్లు కాలేయ దానానికి అనర్హులు. ఇలాంటి ఆరోగ్య సమస్యలు లేని యాభై ఏండ్ల లోపు రక్త సంబంధీకులు ఎవరైనా కాలేయ దానం చేయవచ్చు. బంధువులు ముందుకు రాకపోయినా, వచ్చినవాళ్లు ఆరోగ్యపరంగా అర్హులు కాకపోయినా.. కాలేయ మార్పిడి అవసరమైన వారు 'జీవన్‌దాన్' పథకం కింద పేరు నమోదు చేయించుకోవాలి. అంటే కాలేయ మార్పిడికి రెండు పద్ధతులు ఉన్నాయన్న మాట. మొదటిది, జీవించి ఉన్న దాత శరీరం నుంచి సేకరించిన దాన్ని అవసరమైన వారికి



అమర్చటం. రెండోది బ్రెయిన్‌డెడ్ అయినవారి నుంచి సేకరించడం. కాలేయం అందుబాటులోకి వచ్చిన వెంటనే వ్యాధిగ్రస్తుడిని ఆపరేషన్‌కు సిద్ధంచేస్తారు. బంధువు (లైవ్ డోనార్) నుంచి కాలేయం తీసుకుంటున్న పక్షంలో వేర్వేరు ఆపరేషన్ థియేటర్లలో ఒకేసారి ఇద్దరికీ సర్జరీ చేస్తారు.అదే బ్రెయిన్‌డెడ్ వ్యక్తి నుంచి సేకరిస్తున్నట్లయితే ఆ కాలేయం రాగానే శస్త్రచికిత్స మొదలుపెడతారు. ఆపరేషన్ పూర్తికావటానికి నాలుగు నుంచి పద్నాలుగు గంటల సమయం పడుతుంది. ఒక డాక్టర్ల బృందం వ్యాధిగ్రస్తుడి శరీరం నుంచి పనిచేయని కాలేయాన్ని తీసివేస్తుంటే మరో బృందం మంచి కాలేయాన్ని మార్పిడికి సిద్ధం చేస్తుంటుంది. ఇవి పూర్తికాగానే ఆరోగ్యవంతమైన కాలేయాన్ని వ్యాధిగ్రస్తుడిలో అమర్చే సర్జరీ జరుగుతుంది. ఆరోగ్యవంతమైన దాన్ని అమర్చి రక్తనాళాలు, బైల్ డక్ట్స్‌ను కలిపిన వెంటనే కొత్త కాలేయంలోకి రక్తప్రవాహం ప్రారంభమవుతుంది.ఇలా అమర్చిన కాలేయాన్ని రిజెక్షన్ (కొత్తగా అమర్చిన అవయవాన్ని శరీరం తిరస్కరించి రోగనిరోధక వ్యవస్థ దానిపైన దాడిచేయటం) నుంచి కాపాడి, కొత్త వ్యక్తి శరీరంతో సర్దుకుపోయేందుకు డాక్టర్లు ఇంజక్షన్లు, ఇతర మందులు ఇస్తారు. రక్తస్రావం, సంక్రమణ వ్యాధుల నుంచి కాపాడతారు. అదే సమయంలో మార్చిన కాలేయాన్ని కాపాడుకుంటూ అది సరిగ్గా పనిచేసేట్లు చూసుకోవటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను మార్పిడి చేయించుకున్న వ్యక్తికి, కుటుంబానికి తెలియజేస్తారు. కాలేయ మార్పిడి చేయించుకున్న వారు పూర్తిగా కొలుకున్న తరువాత కొద్దివారాలు విశ్రాంతి తీసుకుని తమ జీవితాన్ని తిరిగి ప్రారంభించగలుగుతారు.ముందస్తు పరీక్షలుమద్యపాన వ్యసనపరులు, వైరస్ వ్యాధులు సోకినవారు, ఫ్యాటీలివర్ వ్యాధిగ్రస్తులు లివర్ స్కార్ లక్షణాలు పూర్తిగా బయటపడే దాకా వేచి ఉండకుండా.. ముందస్తు పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. రక్తపరీక్ష, ఫైబ్రోస్కాన్ (ట్రాన్సియెంట్ ఎలాస్టోగ్రఫీ) ద్వారా కాలేయ క్యాన్సర్‌ను తొలిదశల్లోనే గుర్తించవచ్చు. ఇక వివిధ వ్యాధుల వల్ల కాలేయానికి జరిగిన నష్టాన్ని బట్టి ఆ తీవ్రతను మూడు దశలుగా గుర్తిస్తారు. వీటిని ఎ, బి, సి.. 'చైల్డ్ పగ్ స్టేజెస్'గా వర్గీకరించారు. 'ఎ' చైల్డ్ దశలోనే డాక్టర్‌ను సంప్రదిస్తే మందులతో, అలవాట్లలో మార్పులతో చికిత్సచేసి పూర్తి సాధారణ పరిస్థితికి తీసుకురావచ్చు. మొదటి రెండు (ఎ, బి చైల్డ్ స్టేజెస్ ) దశల్లో కాలేయం చాలా వరకు తిరిగి కోలుకోవటానికి అవకాశం ఉంటుంది. పరిస్థితి పూర్తిగా

## మన్యం గజరాజుల కోసం కదిలిన కొమురంపులి ఏనుగుల తరలింపు సాధ్యమేనా



పార్వతీపురం మన్యం జిల్లాలో ఏళ్ల తరబడి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న ఏనుగుల సమస్య త్వరలో పరిష్కారం అవుతుందా? అవుననే అనిపిస్తుంది. కొత్తగా అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ఏనుగుల సమస్యకు పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం అటవీశాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ఇదే అంశం మన్యం జిల్లావాసుల్లో ఇప్పుడు కొత్త ఆశలు రేపుతుంది.ఏనుగుల గుంపు పార్వతీపురం మన్యం జిల్లావాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. సాయంత్రం ఐదు తర్వాత ఇంట్లో నుండి బయటకు రావాలంటేనే భయంతో వణికిపోతున్నారు. నిత్యం సంచరించే ఏనుగుల గుంపు ఎప్పుడు, ఎక్కడ ఉంటాయో? ఎవరిపై ఎలా దాడి చేస్తాయో తెలియక బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో సంచరిస్తున్న ఆరు ఏనుగులతోనే జిల్లావాసులు భయం భయంగా బతుకుతుంటే ఇప్పుడు కొత్తగా శ్రీకాకుళం జిల్లా నుండి మరో నాలుగు ఏనుగుల గుంపు జిల్లాకు చేరుకుంది.అలా వచ్చిన ఏనుగుల గుంపు కురుపాం మండలం జరడలో సంచరిస్తూ పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయి. గిరిజనులు పండిస్తున్న రాగులు, జొన్నలతో పాటు ఇతర చిరు ధాన్యాల పంటలను కూడా నాశనం చేస్తున్నాయి. కొత్తగా వచ్చిన ఏనుగులు గుంపు ప్రవర్తన కూడా భయానకంగా ఉండటంతో స్థానికులు వణికిపోతున్నారు. ఏనుగులను ఈ ప్రాంతం నుండి తరలించాలని ఏళ్ల తరబడి జిల్లావాసులు డిమాండ్ చేస్తున్న ఫలితం మాత్రం కనిపించలేదు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏనుగుల తరలింపు పై ముమ్మర కసరత్తు చేస్తోంది.ఈ నేపథ్యంలోనే ఎలాగైనా ఏనుగులను తరలించాలని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు అటవీశాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్. ఏనుగుల తరలింపుకు ప్రత్యేక శిక్షణ పొందిన కుంకీ ఏనుగులను తీసుకువచ్చి వాటి సహాయంతో తిరిగి ఒడిశాలోని లఖేరి అటవీ ప్రాంతానికి తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అన్ని రకాలుగా ప్రత్యేక శిక్షణ పొందిన ఏనుగులను కుంకీ ఏనుగులు అంటారు. ఇవి రెచ్చిపోతున్న ఏనుగులను మచ్చిక చేసుకుని అటవీ ప్రాంతానికి తీసుకెళ్తాయి.అలాంటి కుంకీ ఏనుగులు జిల్లాకు తీసుకురావడానికి ఎలాంటి ఇబ్బందులు ఉంటాయి? కుంకీ ఏనుగులు జిల్లాకు తీసుకువస్తే వాటికి ఆశ్రయం ఎక్కడ కల్పించాలి? కుంకీ ఏనుగులకు జిల్లాలో సంచరిస్తున్న పది ఏనుగులను మచ్చిక చేసుకోవడం సాధ్యమేనా? ఈ ఆపరేషన్ చేయడానికి ఎంత ఖర్చవుతుంది? అందుకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన పరిస్థితి ఏంటి? ఇలా అనే అనేక అంశాల పై ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు అధికారులు. పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఇప్పటికే ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం అనుకున్నది అనుకున్నట్టు జరిగితే మరికొద్ది నెలల్లో ఏనుగుల తరలింపు ప్రతిపాదనలు కార్యరూపం దాల్చే అవకాశం కనిపిస్తోంది. అదే జరిగితే మన్యం జిల్లావాసులకు గొప్ప ఊరట అనే చెప్పవచ్చు..!

## నాగార్జున సాగర్‌లో కృష్ణమ్మ పరవళ్ళు 22 గేట్లు ఎత్తివేత పోటెత్తుతున్న పర్యాటకులు



నాగార్జున సాగర్ కు కృష్ణమ్మ పోటెత్తుతోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో నాగార్జున సాగర్ నిండు కుండలా మారింది. దీంతో అధికారులు 20 క్రస్ట్ గేట్లను ఎత్తారు. దీంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహం కొనసాగుతుండటంతో నాగార్జున సాగర్ వద్ద కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతోంది. 590 అడుగుల గరిష్ట నీటి స్థాయి మట్టం కలిగిన నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో ప్రస్తుతం 585.10 అడుగుల నీటి మట్టడానికి చేరుకుంది. 312 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం కలిగిన ఈ రిజర్వాయర్ లో ప్రస్తుతం 297.50టీఎంసీలకు చేరుకుంది. శ్రీశైలం ప్రాజెక్టు నుండి మూడు లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. ఆశించిన స్థాయిలో నాగార్జునసాగర్ కు వరద రాకపోవడంతో రిజర్వాయర్ వట్టి పోయింది. 2022 ఆగష్టు 11న క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఆ తర్వాత తొలిసారిగా ఇప్పుడు అధికారులు గేట్లను ఎత్తివేశారు.

**సాగర్ కు పర్యాటకుల తాకిడి..**

నాగార్జున సాగర్ గేట్లు ఎత్తిన విషయం తెలుసుకొని జలాశయం అందాలను చూసేందుకు రెండో రోజు కూడా భారీగా పర్యాటకులు తరలి వస్తున్నారు. దీంతో సాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలన్నీ పర్యాటకుల సందడి నెలకొంది. సాగర్ వద్ద కృష్ణమ్మ జల సవ్వడిని పర్యాటకులు తమ సెల్ ఫోన్లలో బంధించుకుంటున్నారు. సాగర్ అందాలను తిలకించడానికి పర్యాటకులు సాగర్ కు వస్తున్నారు. సాగర్‌లో ఉన్న పర్యాట క ప్రాంతాలైన అనుపు, బుద్ధ వనం, కొత్త వంతెన, పాత వంతెన తదితర ర ప్రాంతాల్లో పర్యాటకుల సందడి నెలకొంది. హిల్‌కాలనీ విజయవిహార్ అతిథి గృ హం వెనక ఉన్న నూతన లాంచీ స్టేషన్ నుంచి జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు నాలుగు లాంచీ ట్రిప్పులను పర్యాటక శాఖ నడుపుతోంది.సాగర్ వరద కాల్వకు గండి..నాగార్జునసాగర్ వరద కాల్వకు గండి పడింది. అనుముల మండలం మారెపల్లి దగ్గర వరద కాల్వకు భారీ గండి పడడంతో కృష్ణా జలాలు వృధాగా పోతున్నాయి. ఈ నెల రెండో తేదీన లెవెల్ కెనాల్ దగ్గర మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి నీటిని విడుదల చేశారు. అయితే వరద కాలువ బలహీనంగా ఉండడంతో మారేపల్లి దగ్గర భారీ గండి పడింది. నీరు మొత్తం పొలాల్లోకి వృధాగా వెళ్తోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు.. లో- లెవెల్ పంప్ హౌస్ దగ్గర నీటిని నిలిపివేశారు. మరోవైపు గండిని పూడ్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## తెలంగాణలో రుణమాఫీ మంటలు కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్, బీజేపీ ఫైర్



రుణమాఫీ విషయంలో ఇప్పుడు అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. రుణమాఫీ విషయంలో తెలంగాణ సర్కారు రైతులను మోసం చేసిందని ఆరోపించారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి. దాదాపు 40 లక్షల మంది రైతులు లక్ష రూపాయల వరకు రుణం తీసుకుంటే 17 లక్షల మందికే మాఫీ చేశారన్నారు. రుణం మాఫీ కాని రైతులు వివరాలు పంపించాలన్నారు నిరంజన్ రెడ్డి. ఇందుకోసం తెలంగాణ భవన్‌లో ప్రత్యేకంగా ఓ నెంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. రుణమాఫీ అయ్యేవరకు, రైతు హామీలు నెరవేర్చేవరకు తమ పోరాటం ఆగదని బీఆర్ఎస్ నేతలు స్పష్టంచేస్తునారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు ఈ నెల 15 వరకు 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామంటోంది ప్రభుత్వం. ప్రతిపక్షాల తీరుపై అధికార పార్టీ నేతలు మండిపడుతున్నారు. రైతాంగం ద్వారా రాజకీయం చేయాలని విపక్షాలు చూస్తున్నాయని ఆరోపిస్తున్నారు. అభూత కల్పనలతో రైతుల మనోభావాలను దెబ్బతీయవద్దని సూచిస్తున్నారు.మంత్రి తుమ్మల ఏమన్నారంటే..ఇప్పటి వరకు 30 వేల రైతుల ఖాతాలకు సంబంధించి సాంకేతికంగా ఇబ్బంది వచ్చిందని అంటున్నారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. లక్ష లోపు రుణాలకు సంబంధించి 17 వేల ఖాతాల్లో రుణమాఫీ జరగలేదన్నారు. దీనికి సంబంధించి 85 కోట్ల రూపాయలు తిరిగి వచ్చాయని మంత్రి తుమ్మల చెప్పారు. లక్షన్నర రుణమాఫీలో సాంకేతిక సమస్యలకు సంబంధించి ఇంకా డీటేయిల్స్ అందలేదన్నారు.ఇప్పటికే లక్షన్నరలోపు రుణాలు మాఫీ చేశామని.. త్వరలోనే రూ.2లక్షల వరకు రుణాలన్నీ మాఫీ చేస్తామని తుమ్మల చెప్పారు. ప్రతి రైతుకూ రుణమాఫీ చేసే బాధ్యత తమదని.. సాంకేతిక కారణాలతో ఎవరికైనా మాఫీకాకపోయినా..వాటిని పరిష్కరించి రుణమాఫీ చేస్తామన్నారు. రుణమాఫీ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు.. అప్పుడే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయంటూ విమర్శించారు. తమపై బురదజల్లితే ఆ బురద వాళ్ల మీదే పడుతుందని తుమ్మల నాగేశ్వరరావు కౌంటర్ ఇచ్చారు.బీజేపీ రచ్చబండ..ఇదంతా ఇలా ఉంటే రేపటి నుంచి గ్రామాల్లో రైతు రచ్చబండ నిర్వహించేందుకు సిద్ధం అవుతుంది బీజేపీ. రుణమాఫీపై తాము ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్‌కు విశేష స్పందన లభిస్తోందని ఆపార్టీ నేతలు అంటున్నారు. ఇప్పటి వరకు 27 వేల మంది రైతులు తమ సమస్యను ఫిర్యాదు రూపంలో చెప్పారంటున్నారు. రైతుల నుంచి సేకరించిన ఫిర్యాదులతో గవర్నర్ కలుస్తామంటున్నారు బీజేపీ నేతలు.నిరంజన్ రెడ్డి ఫైర్..రుణమాఫీ మాఫీ చేసినట్లు మాట్లాడుతున్నారే తప్ప ఎంత మందికి ఇచ్చారనేది లెక్క ఎందుకు చెప్పడం లేదని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. రుణమాఫీ కాని రైతులు వివరాలు తాము చూపించే నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపాలన్నారు. అయితే దీనికి కౌంటర్ ఇచ్చారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

## అప్పుడు పారిపోయాడు ఇప్పుడు లండన్ నుంచి చక్రం తిప్పాడు కట్ చేస్తే షేక్ హసీనా చాప్టర్ క్లోజ్



బంగ్లాదేశ్‌లో విధ్వంసకాండ కంటిన్యూ అవుతోంది. దేశం మొత్తం అల్లర్లలో అట్టుడికిపోతోంది. రిజర్వేషన్ల విషయంలో చెలరేగిన మంటలు%ఔ% దేశం మొత్తాన్ని తగలబెట్టేస్తున్నాయి. రాజధాని ఢాకాలో పరిస్థితి అత్యంత భయానకంగా మారింది. సైన్యం సైతం ఆందోళనకారుల్ని కంట్రోల్ చేయలేకపోతోంది. ప్రజాప్రభుత్వం కూలిపోగానే బంగ్లాదేశ్ అల్లకల్లోలంగా మారింది. షేక్ హసీనా ఇంటిని ఆందోళనకారులు లూటీ చేశారు. కుర్చీలు, టేబుళ్లు, పూలబొకేలు అన్నిటినీ ఎత్తుకెళ్లిపోయారు. పరుపులు, ఫ్యాన్లు, ల్యాంపులు, ఇలా ఏది కనిపిస్తే అది దోచుకెళ్లారు. బంగ్లా ప్రధాని అధికారిక నివాసం గణభవన్‌లోనూ లూటీచేశాయి అల్లరిమూకలు. పోలీసులు, సైన్యం సైతం ఈ అరాచకాన్ని ఆపే ప్రయత్నమే చేయలేదు.బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన అల్లర్లు షేక్ హసీనా కుర్చీని లాగేసింది. బంగ్లాదేశ్‌లో 15 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న షేక్ హసీనా.. దేశాన్ని వదిలి భారత్‌లో తలదాచుకున్నారు. షేక్ హసీనా నిష్క్రమణ తర్వాత బంగ్లాదేశ్‌లో ఆర్మీ పాలన కొనసాగుతోంది. బంగ్లాదేశ్‌లో జరిగిన ఈ తిరుగుబాటులో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) యాక్టింగ్ చైర్మన్ తారిక్ రెహమాన్ ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇంతకాలం లండన్ ఉన్న రెహమాన్ బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇంతకీ బంగ్లాదేశ్‌లో తారిక్ రెహమాన్ ఎవరో..? అతని స్థాయి ఏమిటో తెలుసుకోవడం అవసరం.తారిఖ్ రెహ్మాన్ %దీచీ% తాత్కాలిక ఛైర్మన్. అతను ఫిబ్రవరి 2018 నుండి ఈ పదవిలో కొనసాగుతున్నాడు. అతను మాజీ అధ్యక్షుడు జియా ఉర్ రెహ్మాన్, మాజీ ప్రధాని ఖలీదా జియాల పెద్ద కుమారుడు. జియా ఉర్ రెహమాన్ బంగ్లాదేశ్ 7వ అధ్యక్షుడు. అదే సమయంలో, ఖలీదా జియా దేశ 10వ ప్రధానమంత్రి. ఇది మాత్రమే కాదు, ఆమె బంగ్లాదేశ్ మొదటి మహిళా ప్రధాన మంత్రి కూడా.నవంబర్ 20, 1965లో జన్మించిన తారిక్ రెహ్మాన్ అతి చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చారు. అతను పాకిస్తాన్‌లోని కరాచీలో జన్మించారు. 2018లో ఢాకా గ్రెనేడ్ దాడిలో అతనికి జీవిత ఖైదు పడింది. అప్పటి నుంచి ఆయన విదేశాల్లోనే తలదాచుకుంటున్నాడు. అతన్ని బంగ్లాదేశ్‌లో పరారీలో ఉన్న వ్యక్తిగా ప్రకటించారు. బంగ్లాదేశ్‌లో బీఎన్‌పీ అధికారంలో ఉన్నప్పుడు, తారిక్ రెహమాన్‌కు మంచి పేరు ఉండేది. ఖలీదా జియా తర్వాత, అతను అత్యంత శక్తివంతమైన నాయకుడుగా ఎదిగారు.ఢాకాలోని షాహీన్ కళాశాలలో తన ప్రారంభ విద్యను పూర్తి చేసిన తర్వాత, అతను 1980లలో ఢాకా విశ్వవిద్యాలయంలోని అంతర్జాతీయ సంబంధాల విభాగంలో చేరాడు. 1991 ఎన్నికలకు ముందు, అతను తన తల్లి బేగం ఖలీదా జియాతో కలిసి దేశంలోని దాదాపు ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని విజయం సాధించారు. ఆ తర్వాత అతని తల్లి బంగ్లాదేశ్ మొదటి మహిళా ప్రధాన మంత్రి అయ్యారు. అతను యూనిట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఉన్న బోగురాలో అట్టడుగు స్థాయి నుండి నాయకులను ఎన్నుకునే ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రారంభించాడు. అతను 2009లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. క్రమంగా %దీచీ% పునర్నిర్మాణంలో పాలుపంచుకున్నారు. 2018లో ఖలీదా జియా జైలు పాలైనప్పుడు, పార్టీ తాత్కాలిక అధ్యక్షుడిగా తారిక్ రెహ్మాన్‌ను నియమించారు. అప్పటి నుంచి షేక్ హసీనాకు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు.1994లో, బంగ్లాదేశ్ మాజీ నేవీ చీఫ్ ఆ తర్వాతి ప్రభుత్వాలలో రెండుసార్లు మంత్రిగా పనిచేసిన దివంగత రియర్ అడ్మిరల్ మహబూబ్ అలీ ఖాన్ కుమార్తె డాక్టర్ జుబైదా రెహమాన్‌ను తారిక్ రెహమాన్ వివాహం చేసుకున్నారు. జుబైదా రెహమాన్ క్వాలిఫైడ్ కార్డియాలజిస్ట్. ఢాకా మెడికల్ కాలేజీ నుండి శిక్షణ పొందారు. వీరికి జైమా జర్నాజ్ రెహ్మాన్ అనే కూతురు ఉంది.

## బంగ్లాలో ఆగని విధ్వంసకాండ అల్లర్లతో తగలబడుతోన్న ఢాకా సర్కార్ ఏర్పాటులో ఆర్మీ!

- బంగ్లాదేశ్‌లో విధ్వంసకాండ కంటిన్యూ అవుతోంది.
- దేశం మొత్తం అల్లర్లలో అట్టుడికిపోతోంది.
- రాజధాని ఢాకాలో పరిస్థితి అత్యంత భయానకంగా మారింది.
- పరుపులు, ఫ్యాన్లు, ల్యాంపులు, ఇలా ఏది కనిపిస్తే అది దోచుకెళ్లారు.



బంగ్లాదేశ్‌లో విధ్వంసకాండ కంటిన్యూ అవుతోంది. దేశం మొత్తం అల్లర్లలో అట్టుడికిపోతోంది. రిజర్వేషన్ల విషయంలో చెలరేగిన మంటలు దేశం మొత్తాన్ని తగలబెట్టేస్తున్నాయి. రాజధాని ఢాకాలో పరిస్థితి అత్యంత భయానకంగా మారింది. సైన్యం సైతం ఆందోళనకారుల్ని కంట్రోల్ చేయలేకపోతోంది. ఇప్పటివరకు 400మందికి పైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. నిన్న ఒక్కరోజే 135మంది మృత్యువాత పడ్డారు.ప్రజాప్రభుత్వం కూలిపోగానే బంగ్లాదేశ్ అల్లకల్లోలంగా మారింది. షేక్ హసీనా ఇంటిని ఆందోళనకారులు లూటీ చేశారు. కుర్చీలు, టేబుళ్లు,పూలబొకేలు అన్నిటినీ ఎత్తుకెళ్లిపోయారు. పరుపులు, ఫ్యాన్లు, ల్యాంపులు, ఇలా ఏది కనిపిస్తే అది దోచుకెళ్లారు. బంగ్లా ప్రధాని అధికారిక నివాసం గణభవన్‌లోనూ లూటీచేశాయి అల్లరిమూకలు. పోలీసులు గానీ, సైన్యం గానీ ఈ అరాచకాన్ని ఆపే ప్రయత్నమే చేయలేదు. ఇక బంగ్లాదేశ్ జాతిపిత, షేక్ హసీనా తండ్రి షేక్ ముజీబుర్ రహమాన్ విగ్రహాన్ని ఢాకాలో అల్లరిమూకలు ధ్వంసం చేశాయి. బంగబంధు అని జనం పిలుచుకున్న ఈ నాయకుడి విగ్రహాన్ని కసిగా పగలగొట్టారు.రెండే రెండు రోజుల్లో బంగ్లాలో పరిస్థితులు అదుపుతప్పాయి. ఢాకాలో రోడ్డెక్కిన లక్షలాది మంది జనం విధ్వంసం సృష్టించారు. మంత్రుల ఇళ్లు, అధికారిక నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణాలు, బస్సులకు నిప్పుపెట్టారు. హింసాత్మక ఘటనలతో షేక్ హసీనా ప్రభుత్వం వణికిపోయింది. వందలాది మంది ప్రాణాలు కోల్పోవడంతో.. షేక్ హసీనా గద్దె దిగాల్సి వచ్చింది.బంగ్లా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు 30శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ హసీనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే ఈ రచ్చకు కారణం. హసీనా నిర్ణయానికి వ్యతిరేకంగా కొన్నాళ్లుగా ఆందోళనలు జరుగుతున్నాయి. 30శాతం రిజర్వేషన్లను 5శాతానికి కుదించాలని సుప్రీంకోర్టు తీర్పివ్వడంతో హసీనా ప్రభుత్వం మరింత ఇరకాటంలో పడింది. చివరికి, షేక్ హసీనా రాజీనామా.. దేశం విడిచి పారిపోయే వరకు దారితీశాయి పరిణామాలు.మరోవైపు బంగ్లా ఆర్మీ చీఫ్ జనరల్ వేకర్ నివాసంలో కీలక సమావేశమైంది. తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు, కేబినెట్ సభ్యులపై చర్చించింది. అయితే షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్‌కి ఆహ్వానం అందలేదు. ఈ క్రమంలోనే ఈ సాయంత్రమే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ ఏర్పాటు కోసం రాష్ట్రపతి భవన్‌కు ఆర్మీ చీఫ్ వెళ్లనున్నారు. మరోవైపు ప్రపంచ దేశాలు బంగ్లా సంక్షోభాన్ని పరిశీలిస్తున్నాయి. అటు ఐక్యరాజ్యసమితి సైతం బంగ్లాదేశ్ పరిణామాలను ఎప్పటి కప్పుడు గమనిస్తోంది.బంగ్లాదేశ్‌లో పరిణామాలు చకచకా మారిపోతున్నాయి. షేక్ హసీనా దేశం విచిడి పారిపోవడంతో పాలన మొత్తం సైన్యం చేతుల్లోకి వెళ్లిపోయింది. నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ మహమ్మద్ యూనుస్‌ను చీఫ్ అడ్వైజర్‌గా నియమించారు. త్వరలోనే సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటోన్న ఆర్మీ చీఫ్ శాంతి స్థాపన కోసం విద్యార్థి సంఘాలతో చర్చలు జరుపుతున్నారు.49ఏళ్ల క్రితం ఇంతకంటే దారుణమే జరిగింది బంగ్లాలో. 1975 ఆగస్టులో అప్పటి రాజకీయ సంక్షోభంలో ప్రస్తుత ప్రధాని హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహ్మాన్, అతని ఫ్యామిలీతోపాటు.. 18 సీనియర్ సైనికాధికారులను హత్య చేశారు దుండగులు. దాంతో.. హసీనా, ఆమె భర్త, పిల్లలు ఢిల్లీలో ఉండేందుకు అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం సాయం చేసింది. ఇప్పుడు కూడా అప్పటిలాగానే.. హసీనాకు ఆశ్రయం కల్పించింది భారత్.షేక్ హసీనా బంగ్లాదేశ్‌ను వీడేముందు హైడ్రామా జరిగింది. దేశం విడిచివెళ్లాలని హసీనాకు సైన్యం అల్టిమేటం ఇచ్చింది. దేశం విడిచి వెళ్లడానికి కేవలం 45 నిమిషాల టైమ్ మాత్రమే ఇచ్చింది సైన్యం. జాతిని ఉద్దేశించి ప్రసంగించే అవకాశం కూడా హసీనాకు ఇవ్వలేదు బంగ్లా సైన్యం. గత్యంతరం లేని పరిస్థితుల్లో భారత్‌ను సంప్రదించారు షేక్ హసీనా. దాంతో, బంగ్లా నుంచి హసీనాను సురక్షితంగా తీసుకొచ్చే బాధ్యత తీసుకుంది భారత్. హసీనా విమానానికి భద్రతగా రెండు రఫెల్ జెట్స్‌ను పంపింది. ఈ ప్రక్రియ మొత్తాన్ని స్వయంగా పర్యవేక్షించారు ఎయిర్ చీఫ్ మార్షల్ చతుర్వేది. నిన్న సాయంత్రం 5గంటల 45నిమిషాల టైమ్‌లో ఢిల్లీ హిండన్ ఎయిర్‌బేస్‌లో సేఫ్‌గా ల్యాండైంది హసీనా విమానం.యూకే శరణు కోరిన షేక్ హసీనా.. 19గంటలుగా ఢిల్లీలోని హిండన్ ఎయిర్‌బేస్‌లో ఎదురుచూపు చూస్తున్నారు. యూకే నుంచి అనుమతి వచ్చేవరకు భారత్‌లోనే ఉండనున్నారు హసీనా. నిన్న సాయంత్రమే హసీనాతో మాట్లాడిన భారత భద్రతా సలహాదారు అజిత్ దోవల్.. ఆ సమాచారాన్ని ప్రధాని మోదీకి నివేదించారు.బంగ్లాదేశ్ జాతిపితగా పిలిచే షేక్ ముజిబుర్ రెహ్మాన్ కుమార్తె.. షేక్ హసీనా. ముజిబుర్ రెహ్మాన్ బంగ్లాదేశ్‌కు తొలి అధ్యక్షుడు. ఆయన అధ్యక్ష పదవి చేపట్టిన కొన్ని నెలలకే.. అంటే 1975 ఆగస్టు 15న హత్యకు గురయ్యారు. ముజిబుర్‌తో పాటు హసీనా తల్లిని, ముగ్గురు సోదరులను సైనికాధికారులు హత్య చేశారు. ఈ హత్యలు జరిగినప్పుడు హసీనా వయసు ఆరేళ్లు. అప్పుడు ఆమె బంగ్లాదేశ్‌లో లేకపోవడంతో ప్రాణాలు దక్కాయి. 1981లో ఆమె బంగ్లాదేశ్ తిరిగి వచ్చాక రాజకీయాల్లో కీలక నాయకురాలిగా మారారు. ఆ సమయంలో ఎన్నోసార్లు గృహనిర్బంధానికి గురయ్యారు.1990 డిసెంబర్‌లో ప్రజల ఒత్తిడికి తలొగ్గిన బంగ్లాదేశ్ చివరి సైనిక పాలకుడు లెఫ్టినెంట్ జనరల్ మొహమ్మద్ ఎర్షాద్ రాజీనామా చేశారు. 1991లో జరిగిన ఎన్నికల్లో షేక్ హసీనా పార్టీకి మెజారిటీ లభించలేదు. ఆమె ప్రత్యర్థి ఖలీదా జియా నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1996లో జరిగిన ఎన్నికల్లో అవామీ లీగ్ విజయం సాధించటంతో హసీనా తొలిసారి ప్రధానమంత్రి అయ్యారు.2001 అక్టోబరులో ఎన్నికల్లో ఖలీదా జియా నేతృత్వంలోని బీఎన్‌పీ, మూడు సంకీర్ణ భాగస్వామ్య పక్షాల చేతిలో అవామీ లీగ్ ఓడిపోయింది. 2004 ఆగస్టులో దేశ రాజధాని ఢాకాలో అవామీ లీగ్ ర్యాలీపై జరిగిన గ్రెనేడ్ దాడిలో 22మంది మృతి చెందారు. ఆ దాడి నుంచి హసీనా బయటపడ్డారు. ఆ దాడి తర్వాత హసీనాకు ప్రజాదరణ విశేషంగా పెరిగింది. దాని ఫలితమే 2008 సార్వత్రిక ఎన్నికలు. ఆ ఎన్నికల్లో 300 స్థానాలకుగాను 250కి పైగా స్థానాల్లో హసీనా సారథ్యంలోని అవామీ లీగ్ జయకేతనం ఎగరవేసింది.ఇక 2014 జనవరిలో జరిగిన సార్వత్రిక ఎన్నికలను బీఎన్‌పీ బహిష్కరించింది. ఆ ఎన్నికల్లో అవామీ లీగ్ విజయం సాధించడంతో హసీనా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 2024 జనవరిలో మళ్లీ బంగ్లాదేశ్ ప్రధానిగా షేక్ హసీనా ఎన్నికయ్యారు. మొత్తంగా 1996 నుంచి 2001 వరకు.. ఆ తర్వాత 2009 నుంచి ఆగస్ట్ 5న రాజీనామా చేసే వరకు బంగ్లాదేశ్‌ను పరిపాలించారు. ప్రపంచంలో అత్యంత ఎక్కువ కాలం ప్రభుత్వ అధినేతగా వ్యవహరించిన మహిళగా షేక్ హసీనాకు రికార్డ్ ఉంది.

## బ్రిటన్ వెళ్లే భారతీయులకు హెచ్చరిక ముందు వెనక ఆలోచించుకోవాలని వార్నింగ్



బ్రిటన్ వెళ్లాలనుకునే భారతీయులు.. కాస్త ముందువెనక ఆలోచించుకుని వెళ్లాలని వార్నింగ్ ఇచ్చింది భారత ప్రభుత్వం. బ్రిటన్‌లో అల్లర్లు అదుపుతప్పుతున్నందున.. జాగ్రత్తగా ఉండాలని సూచించింది. అందులోనూ వలసవాదులే టార్గెట్‌గా బ్రిటన్‌లో దాడులు జరుగుతున్నాయి. ఆల్రెడీ బ్రిటన్‌లో ఉన్న భారతీయులు.. స్థానిక సెక్యూరిటీ ఏజెన్సీల గైడెన్స్ పాటించాలంటూ లండన్‌లోని భారత హైకమిషన్ స్టేట్‌మెంట్ ఇచ్చింది.బ్రిటన్ అట్టుడికి పోతోంది. మనిషి రంగు చూసి మరీ దాడి చేస్తున్నారు. వలసవాదులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న స్థానికులు. వీధుల్లోకి వచ్చి మరీ ఆందోళనలు చేస్తున్నారు. 2011 నాటి అల్లర్ల తరువాత ఆ స్థాయిని మించి హింస జరగడం ఇదే మొదటిసారి. ఇంతటి పరిస్థితికి కారణం.. వారం క్రితం జరిగిన మూడు హత్యలే. సౌత్ పోర్టులోని ఓ డ్యాన్స్ స్కూల్‌లో ముగ్గురు చిన్నారులను కత్తితో పొడిచి చంపేశారు దుండగులు. ఈ దాడిలో మరో పది మంది చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ పని చేసింది బ్రిటన్‌కు వలస వచ్చిన వ్యక్తే అంటూ ఆందోళనలకు దిగారు స్థానికులు. ఈ సంఘటన తరువాత మొదలైన అల్లర్లు దాదాపుగా బ్రిటన్ మొత్తం పాకాయి.ఒక్క సంఘటన.. ముగ్గురి మృతి కారణంగా జరుగుతున్న దాడులు కావివి. వలసవాదులపై, అంటే బ్రిటన్‌లో తలదాచుకునేందుకు వచ్చిన శరణార్థులపై పెరిగిన అసహనంతో జరుగుతున్న దాడులుగా చూస్తున్నారు విశ్లేషకులు. బ్రిటన్‌కు శరణార్థులుగా వచ్చిన వారికి ప్రత్యేక వసతి ఇచ్చి, ఆహార సదుపాయాలు కూడా చూస్తోంది అక్కడి ప్రభుత్వం. ఎన్నో ఏళ్లుగా నడుస్తోంది. పైగా మొదట్లో స్థానికులు కూడా శరణార్థుల పట్ల, వలస వచ్చిన వారి పట్ల దయతోనే ఉండే వారు. కాని, రానురాను వలసవాదుల అరాచకాలు పెరుగుతూ వచ్చాయంటున్నారు బ్రిటన్ వాసులు. శరణార్థులు ఉండే ప్రదేశం మీదుగా నడవాలన్నా సరే బ్రిటన్ ప్రజలు భయపడే స్థాయికి పరిస్థితులు మారాయి.అత్యాచారాలు, బెదిరింపులు, దొంగతనాలతో వలసవాదులు పేట్రేగిపోతున్నారని ఆరోపిస్తున్నారు. తలదాచుకోడానికి వచ్చిన వాళ్లు.. చివరికి బ్రిటన్ రాజ్యాంగాన్నే మార్చాలని డిమాండ్ చేసే స్థాయికి ఎదిగారంటూ ఆగ్రహావేశాలతో ఊగిపోతున్నారు బ్రిటన్‌వాసులు. ముఖ్యంగా ఓ వర్గం వారిపై బ్రిటన్ ప్రజల్లో అసహనం, ఆగ్రహం పెరిగిపోయింది. దేశంలో ఆ వర్గం వారి సంఖ్య విపరీతంగా పెరగడం, రాజ్యాంగాన్ని సైతం మార్చాలనే డిమాండ్ ఆ వర్గం వారి నుంచి వినిపిస్తుండడం.. స్థానికులైన బ్రిటన్‌వాసులకు అస్సలు రుచించడం లేదు.ఎన్నాళ్లగానో అణచిపెట్టుకున్న ఆవేశాన్ని.. సౌత్ పోర్టులో ముగ్గురు చిన్నారుల హత్య తరువాత ఇక ఆపుకోలేకపోయారు. అందుకే, “రూల్ బ్రిటానియా”, ”ఇంగ్లండ్.. టిల్ ఐ డై”, ”వుయ్ వాంట్ అవర్ కంట్రీ బ్యాక్” అనే నినాదాలతో హోరెత్తిస్తున్నారు. లివర్ పూల్, బ్లాక్ పూల్, హల్, బ్రిస్టల్, లీడ్స్, స్టోక్ ఆన్ ట్రెంట్, బెల్ ఫాస్ట్, నాటింగ్ హోమ్, మాంచెస్టర్‌లలో వలసవాదులు ఉండే హోటళ్ల మీద ఆందోళనకారులు దాడులకు దిగారు.అయితే, ప్రభుత్వ వాదన మరోలా ఉంది. ముగ్గురు చిన్నారులను హత్య చేసిన నిందితుడు.. వలసవాది కాదని చెబుతోంది అక్కడి ప్రభుత్వం. బ్రిటన్‌లో పుట్టి పెరిగిన.. బ్రిటన్‌లో అత్యధికులు అనుసరించే మతానికి చెందిన వ్యక్తే ఈ దురాగతానికి పాల్పడ్డాడంటూ ప్రభుత్వం ప్రకటించింది. అయినా సరే.. అల్లర్లు ఆగడం లేదు. శరణార్థులను ఉంచే హోటళ్లపైకి స్థానికులు రాళ్లు విసురుతూ, నిప్పు పెడుతున్నారు. షాప్స్, మాల్స్, వ్యాపార సంస్థల్లో లూటీలు జరుగుతున్నాయి. బ్రిటన్ వ్యాప్తంగా తమ దేశ రంగు కాని వాళ్లపై దాడులు చేస్తున్నారు. పరిస్థితి చేయి దాటుతుండడంతో ఇప్పటి వరకు వంద మందికి పైగా ఆందోళనకారులను అరెస్ట్ చేశారు పోలీసులు.ముగ్గురు చిన్నారులను చంపింది బ్రిటన్ వ్యక్తేనని చెబుతున్నా సరే ఆందోళనకారులు వినకపోవడంతో.. దీని వెనక ఇంగ్లీష్ డిఫెన్స్ లీగ్ అనే సంస్థ ఉందని అనుమానిస్తున్నారు. ఆ సంస్థకు అతివాద, ఛాందసవాదా అనే పేరుంది. వలసవాదులు ఎక్కువగా ఉండే ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంటూ దాడులు చేస్తున్నది ఇంగ్లీష్ డిఫెన్స్ లీగ్ సంస్థేనని భావిస్తున్నారు. పైగా ఈ సంస్థకు స్థానికుల నుంచి మద్దతు కూడా పెరుగుతోంది. ఇదే బ్రిటన్ ప్రభుత్వాన్ని కలవర పెడుతోంది. కొత్తగా ప్రధాని బాధ్యతలు తీసుకున్న కీర్ స్టార్మర్‌కు ఇప్పుడీ అల్లర్లు సవాల్‌గా మారాయి. ఓవైపు ఉక్కుపాదంతో అల్లర్లను అణచివేస్తాం అని స్టేట్‌మెంట్లు ఇస్తున్నప్పటికీ.. దాడులు మాత్రం ఆగడం లేదన్న చర్చ జరుగుతోంది. బ్రిటన్ ప్రధానమంత్రి స్మార్మర్ చెప్పినంత సీరియస్‌గా.. అల్లర్ల అణచివేత జరగడం లేదని చెబుతున్నారు. ఆందోళనకారులు పోలీసులపైకి రాళ్లు, సీసాలు విసిరేశారు. ఈ హింసలో చాలామంది అధికారులు గాయపడ్డారు. మొత్తంగా బ్రిటన్‌లో అల్లర్లు ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు.

శ్రీ చక్ర
బుధవారం 29- 10 - 2025

# వైట్ బికినీలో గత్తర లేపుతున్న బాలయ్య భామ!





ప్రగ్యా జైశ్వాల్ చేసే సినిమాలు తక్కువే అయినప్పటికీ తన హాట్ హాట్ అందాలతో కుర్రకారు మతి చెడగొట్టే పనిలో ఉంటుంది ఈ ముద్దుగుమ్మ.ప్రగ్యా జైశ్వాల్ చేసే సినిమాలు తక్కువే అయినప్పటికీ తన హాట్ హాట్ అందాలతో కుర్రకారు మతి చెడగొట్టే పనిలో ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. ఎప్పుడు సోషల్ మీడియాలో ఏదో విధంగా హాట్ టాపిక్ గా ఉండడం ఈ హీరోయిన్ నైజం.అలా ప్రగ్యా జైశ్వాల్ సోషల్ మీడియా ఖాతా ఓపెన్ చేస్తే చాలు ఆమె హాట్ హాట్ ఫోటోలకు కుర్రకారు మతి పోవాల్సిందే. అయితే అలాంటి ప్రగ్యా జైశ్వాల్ మళ్ళీ తన హాట్ అందాలతో మతి పోగొడుతోంది. తాజాగా ప్రగ్యా జైశ్వాల్ వైట్ కలర్ బికినీలో ఉన్న ఫోటోలను అభిమానులతో పంచుకుంది. ఈ వైట్ కలర్ బికినీ ఫోటోషూట్ లోని ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయడంతో లక్షల్లో లైకులు.. వేలల్లో కామెంట్లు వస్తున్నాయి.. అద్భుతమైన వైట్ బికినీలో మరింత అందంగా కనిపిస్తోంది ప్రగ్యా జైశ్వాల్. ఈ బికినీలో ప్రగ్యా జైశ్వాల్ హాట్ అందాలు చూసి నోరెళ్లబెడుతున్నారు. ఈ తెల్లటి బికినీ ప్రగ్యా జైస్వాల్ ఆత్మవిశ్వాసాన్ని మరింత స్ట్రాంగ్ గా చూపిస్తోంది. అలాగే ఈ లుక్ చూసేవారికి చాలా రిఫ్రెషింగ్ వైబ్ ని ఇస్తోంది.. అలా ఈ ఫ్యాషన్ ప్రపంచంలో ఎప్పటికప్పుడు కొత్త రకాన్ని అనుసరిస్తూ ప్రగ్యా జైశ్వాల్ తన అందాలతో మైమరిపిస్తోంది.. ప్రగ్యా జైశ్వాల్ సినిమాల విషయానికి వస్తే.. హిందీ సినిమాల ద్వారా ఇండస్ట్రీలోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ప్రగ్యా జైశ్వాల్ మిర్చి లాంటి కుర్రాడు అనే మూవీతో తెలుగు చిత్రసీమ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా తర్వాత వచ్చిన 'కంచె' సినిమాతో టాలీవుడ్ లో ఫేమస్ అయిపోయింది. ఈ సినిమాలో మెగా హీరో ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో చాలా సాంప్రదాయంగా కట్టుబొట్టుతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. అంతేకాదు ఈ సినిమాలో తన నటనతో అందరినీ మెప్పించినందుకుగాను ఇటీవల ఉత్తమ నటి విభాగంలో గద్దర్ అవార్డు కూడా సొంతం చేసుకుంది ప్రగ్యా జైశ్వాల్. ఈ సినిమా తర్వాత ఓం నమో వెంకటేశాయా, నక్షత్రం,గుంటూరోడు, జయ జానకి నాయక, సైరా నరసింహారెడ్డి,ఆచారి అమెరికా యాత్ర, అఖండ, డాకు మహారాజ్ వంటి సినిమాల్లో నటించింది.అయితే ప్రగ్యా జైశ్వాల్ చేసిన ఎక్కువ సినిమాల్లో ఆమె పాత్రలకు పెద్దగా స్కోపు ఉండదు. అందుకే ఈమె స్టార్ హీరోయిన్ కాలేకపోయింది. ఈమె రాబోయే సినిమాల విషయానికొస్తే.. అఖండ -2 మూవీ తో పాటు భీమ్లా నాయక్ ఫేమ్ డైరెక్టర్ సాగర్ చంద్ర డైరెక్షన్లో వస్తున్న టైసన్ నాయుడు మూవీలో ప్రగ్యా ఓ కీరోల్ పోషిస్తున్నట్టు తెలుస్తోంది.

## సూపర్ హిట్ సీక్వెల్.. డబుల్ ఫన్ బొనాంజా..!




యువ హీరోల్లో శ్రీవిష్ణు సినిమాలు చాలా స్పెషల్ గా ఉంటాయి. రెండేళ్ల క్రితం వచ్చిన సామజవరగన సినిమా శ్రీవిష్ణుకి సూపర్ హిట్ ఇచ్చింది. రామ్ అబ్బరాజు డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాకు భాను, నందు రైటర్స్ గా పనిచేశారు. ఇప్పుడు భాను కూడా డైరెక్టర్ గా మారి మాస్ మహారాజ్ రవితేజతో సినిమా చేస్తున్నాడు. రామ్ అబ్బరాజు కూడా శర్వానంద్ తో నారి నారి నడుమ మురారి సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా దాదాపు ముగింపు దశకు వచ్చింది.ఐతే ఆ సినిమా తర్వాత రాం అబ్బరాజు మరోసారి శ్రీవిష్ణుతో సినిమా చేస్తాడని టాక్. అంతేకాదు ఇద్దరు కలిసి చేసిన సామజవరగమన సీక్వెల్ గా ఈ ప్రాజెక్ట్ వస్తుందట. ఈమధ్యనే రాం అబ్బరాజు చెప్పిన కథకు శ్రీవిష్ణు ఎగ్జైట్ అయ్యాడట. సో త్వరలోనే ఈ సినిమా అనౌన్స్ మెంట్ ఉంటుందని తెలుస్తుంది. ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తారని టాక్. రాం అబ్బరాజు శ్రీవిష్ణు కాంబో అనగానే గుర్తొచ్చే సామజవరగమన సీక్వెల్ గానే ఈ మూవీ వస్తుందట.సూపర్ హిట్ సినిమా సీక్వెల్ గా ఈసారి డబుల్ ఫన్ బొనాంజా ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారట. శ్రీవిష్ణు సినిమాలన్నీ కూడా ఫ్యామిలీ అంతా కలిసి చూసే సినిమాల్లా ఉంటాయి. వాటిల్లో ఎలాంటి సభ్యత లేకుండా కంప్లీట్ ఎంటర్టైనర్ గా ప్లాన్ చేస్తాడు. అలా వచ్చిన సామజవరగమన సినిమా ఎంతో పుష్ ఇచ్చింది. ఈమధ్యనే శ్రీవిష్ణు సింగిల్ సినిమాతో కూడా సూపర్ హిట్ అందుకున్నాడు.సో ఈసారి సామజవరగమన 2 మరింత ఫన్ ఉండబోతుందని చెప్పొచ్చు. మాక్సిమం సామజవరగమన సినిమాలో కాస్టింగ్ నే ఈ సీక్వెల్ లో కూడా రిపీట్ చేసే ఛాన్సెస్ ఉన్నాయని తెలుస్తుంది.

## పాన్ ఇండియా చిత్రాల ముందు హ్యాట్రిక్ ప్లాప్ లు!




కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ వరుసగా పాన్ ఇండియా చిత్రాల్లో అవకాశాలు అందుకుని సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. 'కాంతార చాప్టర్ 1', 'టాక్సిక్' , 'డ్రాగన్' లాంటి పాన్ ఇండియా ప్రాజెక్ట్ ల్లోభాగ మవ్వ దంతో? నెట్టింట అమ్మడి పేరు చర్చనీయాంశంగా మారింది. ఎంతో మంది భామలున్నా? ఈ మూడు అవకాశాలు రుక్మిణీని వెతుక్కుంటూ మరీ వచ్చినట్లు వచ్చాయి. ఈ విషయంలో రుక్మిణీ ఎంతో లక్కీ గాళ్. భాషపై మమకారమో? లేక ప్రతిభ వచ్చిన అవకాశాలా? అన్నది పక్కన బెడితే?..మూడు పాన్ ఇండియా చిత్రాల్లో నటించడమంటే ఆషామాషీ కాదు. ఇలా ఈ మూడు సినిమాలతో అమ్మడి పేరు మారు మ్రోగిపోతుంది. ఇదే తరహాలో అమ్మడి ఖాతాల అంతే జోరుగా హ్యాట్రిక్ ప్లాప్ లు కనిపిస్తు న్నాయి. పాన్ ఇండియా చిత్రాల ముందు అమ్మడి కెరీర్ కి ఇదో డ్రాబ్యాక్ గా మారుతోంది. గత ఏడాది తెలు గులో అపుడో ఎపుడో అనే సినిమాతో లాంచ్ అయింది. కానీ సినిమా ఆశించిన ఫలితాన్ని సాధించలేదు. అటుపై కోలీవుడ్ లో విజయ్ సేతుపతి కి జోడీగా ఏస్ లో నటించింది.ఈ సినిమా కూడా పరాజయం చెందింది. ఈ రెండు పరాజయాలతో తదుపరి చిత్రంతోనైనా హిట్ అందు కుంటుందని ఎంతో ఆశపడింది. కానీ ఆ ఆశ కూడా నిరాశగానే మారిపోయింది. ఇటీవలే రిలీజ్ అయిన మదరాసి లో అమ్మడు శికార్తికేయన్ కు జోడీగా నటించిన సంగతి తెలిసిందే. భారీ అంచనాల మద్య రిలీజ్ అయిన సినిమా? డిజాస్టర్ గా తేలిపోయింది. ఈ ప్లాప్ తో రుక్మిణీ వసంత్ ఖాతాలో తొలి హ్యాట్రిక్ ప్లాప్ నమోదైంది. దీంతో పాన్ ఇండియా చిత్రాల ముందు ఇదో మచ్చలా మారింది.

## ఫోటోలు మార్ఫింగ్ చేస్తున్నారంటూ హైకోర్టుకెళ్లిన ఐశ్వర్యా రాయ్



ఏదైనా బ్రాండ్‌కు సెలబ్రిటీలతో ప్రమోషన్స్ లేదా ఎండార్స్‌మెంట్స్ చేయిస్తే దానికొచ్చే రెస్పాన్స్ ఏ రేంజ్ లో ఉంటుందో వ్యాపారవేత్తలకు బాగా తెలుసు. అందుకే తమ బ్రాండ్లకు కోట్లకు కోట్లు ఖర్చు చేసి మరీ సెలబ్రిటీలతో బ్రాండ్ ప్రమోషన్స్ చేయిస్తారు. కానీ కొందరు మాత్రం సెలబ్రిటీలను కనీసం సంప్రదించకుండానే వారి ఫోటోలను వాడుకుంటూ తమ బ్రాండ్లను ప్రమోట్ చేసుకుంటూ ఉంటారు.బ్రాండ్ ప్రమోషన్లకే కాకుండా ఎంతోమంది సెలబ్రిటీల ఫోటోలను వాడుకుని డబ్బు సంపాదిస్తూ ఉన్నారు. అయితే ఈ విషయంపై ఢిల్లీ హైకోర్టుకు వెళ్లారు ప్రముఖ బాలీవుడ్ నటి ఐశ్వర్యా రాయ్ బచ్చన్. ఎన్నో సినిమాల్లో నటించిన ఐశ్వర్యకు ఉన్న క్రేజ్ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఐశ్వర్య సినిమాలతో పాటూ పలు బ్రాండ్లకు కూడా ఎండార్స్‌మెంట్స్ చేస్తారనే విషయం తెలిసిందే.అలాంటి తన పేరుని, ఫోటోలను కొందరు అనుమతి లేకుండా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తూ ఆమె పిటిషన్ వేయగా, మంగళవారం ఢిల్లీ హైకోర్టులో దానిపై విచారణ జరిగింది. వాదనలు విన్న కోర్టు ఐశ్వర్య వ్యక్తిగత హక్కులకు రక్షణగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపింది. ఈ కేసును జస్టిస్ తేజస్ కరియా నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది.కొన్ని ఆన్ లైన్ సంస్థలు, వ్యక్తులు ఐశ్వర్య కీర్తిని దారుణంగా దెబ్బ తీస్తున్నారని, ఏఐ హెల్ప్ తో ఆమె ఫోటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల ప్రయోజనాల కోసం వాడుతున్నారని, ఆమె ఫోటలను టీ షర్ట్స్ పై కూడా ప్రింట్ చేసి అమ్ముతూ డబ్బులు వసూలు చేస్తున్నారని, ఐశ్వర్య నేషన వెల్త్ అనే ఓ సంస్థ తమ లెటర్ హెడ్‌పై ఐశ్వర్య ఫోటోను ప్రింట్ చేసి, ఆమెను ఆ సంస్థకు చైర్‌పర్సన్ గా తప్పుగా చూపించిందని ఐశ్వర్య తరపున న్యాయవాది సందీప్ సేథి కోర్టుకు వివరించారు. ఇదంతా విన్న కోర్టు ఐశ్వర్యకు అనుకూలంగానే స్పందించింది. వివిధ ప్రయోజనాల కోసం ఐశ్వర్య ఫోటోలను వాడుకుంటున్న వెబ్‌సైట్‌లపై ఇంజక్షన్ ఆర్డర్ల జారీ చేస్తామని ఢిల్లీ హైకోర్టు తెలిపింది.

## కిష్కింధపురిలో ఆ రిఫరెన్సులు?



రీసెంట్ గా భైరవం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఇప్పుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అదే కిష్కింధపురి. శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన ఈ సినిమా హార్రర్ థ్రిల్లర్ జానర్ లో తెరకెక్కింది. కౌశిక్ పెగిల్లపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి నిర్మించారు. రెగ్యులర్ హార్రర్ సినిమాల్లా కాదు ఇప్పటికే ప్రోమోలు, టీజర్, ట్రైలర్ ద్వారా మంచి హైప్ ను తెచ్చుకున్న కిష్కింధపురి హార్రర్ థ్రిల్లర్ జానర్ లోనే కొత్తగా తెరకెక్కిందని అంటున్నారు. ఈ సినిమా రెగ్యులర్ హార్రర్ సినిమాల మాదిరి కాకుండా అందులోని గ్రిప్పింగ్ స్టోరీ, అసాధారణ కథతో అందరినీ ఆశ్చర్యపరుస్తుందని అంటున్నారు. ఈ కథకు శ్రీనివాస్ ఎంతో ఇంప్రెస్ అయ్యారని, కథ విన్న తర్వాత ఆయనెలాంటి మార్పులు చెప్పలేదని తెలుస్తోంది. రామాయణం నుంచి స్ఫూర్తి పొంది అంతేకాదు, కిష్కింధపురి కథ రామాయణం నుంచి ఇన్‌స్పైర్ అయి తీసుకుందని కూడా టాక్ వినిపిస్తోంది. వాస్తవానికి కిష్కింధపురి అనే టైటిల్ వినగానే ఎవరికైనా ముందు గుర్తొచ్చేది రామాయణమే. కథ, సినిమాలోని చాలా అంశాలు రామాయణంకు కనెక్ట్ అయి ఉంటాయని కూడా అంటున్నారు. ఇప్పటికే రామాయణం నుంచి స్ఫూర్తి పొందిన సినిమాలు ఎన్నో వచ్చాయి. అలా వచ్చిన సినిమాలన్నీ ఆడియన్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు కిష్కింధపురి కూడా ఆ సక్సెస్‌ఫుల్ మార్గాన్నే ఎంచుకున్నట్టు కనిపిస్తోంది. టెక్నికల్ గా కూడా కిష్కింధపురి చాలా రిచ్ గా కనిపిస్తోంది. అందుకే చిత్ర యూనిట్ సినిమాపై అంత కాన్ఫిడెంట్ గా కనిపిస్తోంది. మరో మూడు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా పాజిటివ్ బజ్ తో రిలీజ్ కానుంది. మరి కిష్కింధపురి ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

## శత్రువులా చూస్తున్నారంటూ మోహన్ లాల్ ఆవేదన!



మాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోగా పేరు సొంతం చేసుకున్న మోహన్ లాల్.. ఇప్పుడు తనను చాలామంది శత్రువులుగా చూస్తున్నారంటూ ఆవేదన పడుతూ మాట్లాడిన మాటలు అభిమానులకు మింగుడుపడడం లేదు. మాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోగా పేరు సొంతం చేసుకున్న మోహన్ లాల్.. ఇప్పుడు తనను చాలామంది శత్రువులుగా చూస్తున్నారంటూ ఆవేదన పడుతూ మాట్లాడిన మాటలు అభిమానులకు మింగుడుపడడం లేదు. అసలు విషయంలోకి వెళ్తే.. మాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో జస్టిస్ హేమా కమిటీ.. లైంగిక వేధింపులకు సంబంధించిన నివేదిక సమర్పించిన తర్వాత కొంతమంది.. తనపై, తన కమిటీ సభ్యులపై ఆరోపణలు చేయడమే కాకుండా తమను శత్రువుల చూస్తున్నారని పేర్కొన్నారు.. ఇదే విషయంపై మోహన్ లాల్ మాట్లాడుతూ.. “అధ్యక్షుడు అనేది ఒక పదవి మాత్రమే. ఏదైనా సమస్య వస్తే అధ్యక్షుడు ఒక్కడే కారణం కాదు. కానీ ఈ విషయం తెలియక నాపై చాలామంది శత్రుత్వం పెంచుకున్నారు. నిజానికి ఎందుకు నన్ను ఒక శత్రువులా చూస్తున్నారో ఇప్పటికీ అర్థం కావడం లేదు. నాతో పాటు రాజీనామా చేసిన ఇతర వ్యక్తులు తిరిగి కమిటీలోకి వస్తారా? లేదా? అన్నది పూర్తిగా వారి వ్యక్తిగత నిర్ణయం. కానీ అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ను ఎంచుకోవడం ఒక గొప్ప విషయం.. ఎందుకంటే గతంలో మహిళలు చర్చించలేకపోయిన ఎన్నో విషయాలు ఇప్పుడు ధైర్యంగా చర్చిస్తారు. “అమ్మ”కు సపోర్ట్ చేయడానికి ఎప్పుడూ నేను సిద్ధంగా ఉంటాను” అంటూ ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇకపోతే మలయాళ చిత్ర పరిశ్రమలో.. మహిళలు లైంగిక వేధింపులు ఎక్కువగా ఎదుర్కొంటున్నామంటూ జస్టిస్ హేమ కమిటీలో వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్ (అమ్మ) అప్పటి అధ్యక్షుడు మోహన్ లాల్ కూడా రాజీనామా చేశారు. అదే సమయంలో ఆయనతో పాటు మొత్తం 17 మంది సభ్యులు ఉన్న మొత్తం పాలకమండలి కూడా తమ పదవుల నుంచి వైదొలిగారు. ఆ తర్వాతనే ఈ ఏడాది ఎన్నికలు జరగగా శ్వేతా మేనన్ అధ్యక్షురాలిగా ఎన్నికయింది. అంతేకాదు 30 ఏళ్ల చరిత్ర కలిగిన అమ్మలో తొలిసారి ఒక మహిళ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టడం ఇదే తొలిసారి అని చెప్పవచ్చు. ఇక తాను తన పదవికి రాజీనామా చేసినా అమ్మకి మాత్రం ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు మోహన్ లాల్. మోహన్ లాల్ సినీ కెరియర్ విషయానికి వస్తే.. మలయాళం సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న ఈయన ఇటీవల హృదయపూర్వం సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పటికే రూ.50 కోట్ల క్లబ్ లో చేరిన ఈ సినిమా త్వరలో రూ.100 కోట్ల క్లబ్లో కూడా చేరబోతుందని సమాచారం. అలాగే మాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో రూ.100 కోట్ల క్లబ్లో చేరిన తొలి హీరోగా మోహన్ లాల్ రికార్డు సృష్టించడమే కాకుండా ఇటీవల వచ్చిన ఎంపురాన్, తుడురమ్ చిత్రాలతో కూడా వరుసగా రూ.50 కోట్ల క్లబ్లో చేరి వరుసగా హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. ఇక మరొకవైపు టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో దోస కింగ్ బయోపిక్ లో చేయబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కానీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు..

Printed and Published and Owned by Dr. K. HARINATHAREDDYon behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.co